


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 19 | సంచిక : 192 వెల : 4 శనివారం 28 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

**- జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,జూన్27:** మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించు కున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించ డంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ మిగతావి 2లో



# 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

**☛అహ్మదాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ ☛వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా**

**న్యూఢిల్లీ, జూన్ 27:** ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపి కైంది. ప్రతిష్టాత్మ కమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు మిగతావి 2లో

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి
- ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు
- ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడి



**సిద్దిపేట,జూన్27:** హుస్నాబా ద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహకారం అందించా లని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజ నీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు మిగతావి 2లో



# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

**- మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క**

**ములుగు,జూన్27:** ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్దిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మిగతావి 2లో

# నిన్న జూరాల..నేడు మంజీర

**● సర్కార్ అసమర్థతకు నిదర్శనం ● మాజీ మంత్రి కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,జూన్27:** జంట నగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారే జీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకాని తనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజె క్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపు ణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సం దర్శించి సమర్పించిన నివేదికను మిగతావి 2లో



# అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

**- క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం**

**హైదరాబాద్,జూన్27:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. మిగతావి 2లో

# రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

**☛ఆర్ఎస్ఎస్ నేత వ్యాఖ్యలతో ముసుగు తొలగిందన్న రాహుల్**



**న్యూఢిల్లీ, జూన్ 27:** రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను తీసేయాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ హోసబాలే చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి కారణమయ్యాయి. బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ ఈ పదాలను కొనసాగించడంపై చర్చకు పిలుపునిచ్చిన తర్వాత ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్లీ తొలగిపోయింది.' అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాజ్యాంగం వారికి కోపం తెప్పిస్తుంది ఎందుకంటే అది సమానత్వం, లౌకికవాదం మరియు న్యాయం గురించి మాట్లాడుతుంది. రాజ్యాంగాన్ని కోరుకోవడం లేదు? వారికి మనుస్మృతి కావాలి.' అని ట్వీట్ చేశారు. 'వారు అణగారిన మరియు పేదల హక్కులను తొలగించి వారిని మళ్ళీ బానిసలుగా చేసుకోవడమే లక్ష్యంగా మిగతావి 2లో

# మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

**● సంస్థాగత ఎన్నికల నిర్వహణ బాధ్యతలు**



**న్యూఢిల్లీ, జూన్ 27:** మూడు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల అధికారులను బీజేపీ శుక్రవారంనాడు నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ నియామకాలు జరిపింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు మహారాష్ట్రకు, హర్ష్ మల్హోత్రా ఉత్తరాఖండ్‌కు, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పశ్చిమబెంగాల్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులుగా నియమితు లయ్యారు. మూడు రాష్ట్రాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యుల ఎన్నికలకు కేంద్రం తరపు ఇన్‌చార్జులుగా వీరు వ్యవహరిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మిగతావి 2లో

# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

వివరాలు 2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

**● ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వాంగ్మూలం రికార్డు** వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడి పండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా 11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ 1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 250 పడకల ఆస్పత్రి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని అన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్-2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. 'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. ఒక్క ప్రాజెక్ట్ నిర్మించలేదు. గత ప్రభుత్వం పదేళ్లలో గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు. దాదాపు 15 కిలోమీటర్లు ర్యాలీ చేసిన మీకు ధన్యవాదాలు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడం.. ఫారెస్ట్ అనుమతులు అయిపోయాయి... కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయి. బండి సంజయ్ హుస్నాబాద్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకాలేకపోతున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ సహకరిస్తారని ఆశిస్తున్నాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్‌ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి అండగా ఉంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తమ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ లాంటివి ,ఇందిరమ్మ ఇళ్లు , ఎన్నికల కోసం బీఆర్ఎస్ హయాంలో వదిలేసిన ప్రతి పనిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ప్రాజెక్ట్‌లు ఉన్న జిల్లా ఇక్కడికి ఇన్‌చార్జి మంత్రిగా వచ్చానని తెలిపారు. తమ ప్రభుత్వానికి ఇబ్బంది అయిన నిన్నటి వరకు రూ.40 వేల కోట్లు రైతులకు ఇచ్చామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 'వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేశాం. అధికారం కోల్పోయిన వారు మమ్మల్ని విమర్శిస్తే అర్థం లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతున్నాం. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం. ఎకరాకు లక్ష రూపాయల దిగుబడి వచ్చే పంట ఆయిల్ ఫామ్. కోతులకు వర్షాలకు నష్టం జరిగే పంట కాదు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదు అన్ని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి. ఆయిల్ ఫామ్ ఎకరాకు రూ.50 వేలు అంతర పంటలకు డబ్బులు ఇస్తున్నాం.ఆయిల్ ఫామ్‌కి దిగుబడి వచ్చేలా చేస్తాం. హార్టికల్చర్ పంటలు పండించండి.. మా ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది. పొన్నం ప్రభాకర్ అందరిని శాసించే మంత్రి. పొన్నంకు కేంద్ర పెద్దలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. హాస్పిటల్, ఇంజనీరింగ్ కాలేజ్, గౌరవెల్లి ప్రాజెక్ట్‌లు మాత్రమే కాదు. ఇక్కడి ప్రజలు అడిగిన పనులు మూడేళ్లలో పూర్తి చేస్తాం. మంత్రి పొన్నం బడుగు వర్గాలకు ఆదర్శంగా ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

# నిన్న జూరాల..నేడు మంజీర

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆఫ్రాన్ కొట్టుకుపోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎన్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్ఎ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎన్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎన్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్-బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.



# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

## • ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు

హైదరాబాద్,జూన్27: తెలంగాణ హైకోర్టు ంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

## • ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వాంగ్మూలం రికార్డు



/హైదరాబాద్,జూన్27: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇటీవల హైదరాబాద్ కు వచ్చి సిటి విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఇప్పటికే మూడు నాలుగు సార్లు ప్రభాకర్ రావును విచారించిన సిట్ అధికారులు.. తర్వాత ఫోన్ ట్యాపింగ్ బాధితుల వాగ్మూలం రికార్డు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తదితర నాయకుల స్టేట్ మెంట్ రికార్డు చేసిన సిట్.. తాజాగా చేవెళ్ల బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారు. దాదాపు గంటన్నరకు పైగా విశ్వేశ్వర్ రెడ్డి స్టేట్‌మెంట్ ను అధికారులు రికార్డు చేశారు. రాష్టంలో మునుగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులకు ఆయన చూపించారు. ఈటల రాజేందర్‌కు డబ్బులు ఇచ్చినట్టు తనపై నిందలు మోపారని.. తనతో పాటు తన భార్య సంగీత ఫోన్ సైతం ట్యాప్ చేశారని సిట్ కు తెలిపారు. ఫిర్యాదు చేస్తే తిరిగి తనపైనే నాన్‌బెయిలబుల్ కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

# సమస్యలపై స్పందించకుంటే 30న ధర్నా

## • జూడాల ప్రకటన

/హైదరాబాద్,జూన్27: తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించకపోవడంతో ఈ నెల 30 నుంచి ధర్నా చేపట్టనున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం టీ జూడాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ న్యూటన్ ఓ ప్రకటన విడుదల చేశారు. స్టైఫండ్ చెల్లింపులో జాప్యం, మౌలిక

# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

(మొదటి పేజీ తరువాయి)

హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

# రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకున్నారు. రాజ్యాంగం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి లాక్కోవడం వారి నిజమైన ఎజెండా. ఆర్ఎస్ఎస్ ఇలాంటి కలలు కనడం మానేయాలి. మేము వారిని ఎప్పటికీ విజయవంతం కానివ్వము' అని అన్నారు. 1976లో రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలను తొలగిం చాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే డిమాండ్ చేశారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమ్జంగ÷న్సీ గురించి ఆయన విమర్శలు చేశారు.

# అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

(మొదటి పేజీ తరువాయి)

స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల పక్రియ కొనసాగుతోంది. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ఆయా రాష్ట్రాల్లో్ర పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. 37 రాష్ట్రాల్లో్ర సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉండగా, జాతీయ అధ్యక్ష ఎన్నికల పక్రియకు కనీసం 19 చోట్ల ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుంది. ఇంతవరకూ 14 చోట్ల పార్టీ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. బీజేపీ కీలక రాష్ట్రాలైన్ర ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లోనూ పార్టీ

## ఏపీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నగర కమిటీ ఎంపిక




**అనంతపురం** సీఐటీయూ అనుబంధ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ అండ్ హెల్త్ సెక్షన్లలో విధులు నిర్వహించే కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికుల నగర నూతన కమిటీ జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ శేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆహ్వానితులుగా సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ముర్తుజ, ఉపాధ్యక్షులు ఏటీఎం. నాగరాజు,కమిటీ సభ్యుడు బత్తల. ఆదినారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సమావేశంలో నూతన అధ్యక్షురాలుగా నల్లమ్మప్రధాన కార్యదర్శురాలుగా నాగలక్ష్మి కోశాధికారిగా కళావతిమరియు కమిటీ సభ్యులుగా దుర్గాప్రసాద్,శేఖర్, ఓన్నూరప్ప, శివకుమార్, సంజీవ్ కుమార్,బి.లక్ష్మి, రమాదేవి, మల్లికా, గౌసియా, రమా, బిబి, కాంతమ్మ, సుబ్బమ్మ,యల్లమ్మ, ప్రమీల, జుబేదా,యస్.లక్ష్మీ,పద్మావతి, ఓబులమ్మలను ఈ సమావేశమేనికి హాజరైన కార్మికులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ముర్తుజా, ఉపాధ్యక్షులు ఏటీఎం. నాగరాజు మాట్లాడుతూ సిఐటియు కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కార్మికులందరూ ఐక్యమత్యంతో తమ హక్కులు సాధించుకోవడం కోసం అలుపెరుగని పోరాటాలు చేసి సమస్యల పరిష్కరించుకోవాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితర కార్మికులు పాల్గొనడం జరిగింది.

## ఉరవకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీలేఖ కూతురు ఓని ఫంక్షన్ లో పాల్గొన్న చంద్రా చర్ల హరి




**అనంతపురం :**ఉరవకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నా కోడలు శ్రీలేఖ కూతురి ఓణి ఫంక్షన్లో బహుజన యువ సేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర హరి దంపతులు పాల్గొని చిన్నారి తల్లిని ఆశీర్వదిస్తూ. భగవంతు డు ఆ బిడ్డకు మంచి భవిష్యత్తు ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను శ్రీలేఖ కూతురికి మంచి గిఫ్ట్ అందజేశారు

## మిద్దె పై నుండి సిపిఐ కార్యకర్త రవి.తీవ్ర గాయాలు పరామర్శించిన సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ బృందం




**తాడపత్రి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాడిపత్రి పట్టణ సమితికి చెందిన చురుకైన కార్యకర్త రవి ప్రమాదవశాత్తు మిద్దె పైనుంచి జారీ కింద పడి రెండు కాళ్లు విరిగి లాడ్ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రవిని తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్, సహాయ కార్యదర్శులు, శ్రీరాములు, నాగేంద్ర, రమణ, నాగార్జున వెళ్లి రవిని పరా మర్శించి ప్రమాదం ఎలా జరిగిందని అడిగి తెలుసుకొని అనంతరం సంబంధిత డాక్టర్ తో కలిసి రవి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసు కునితొందరగా కోలుకునేటట్లు చికిత్స చేయండి అని డాక్టర్ తో మాట్లాడడం జరిగినది.

## కోర్టు నిబంధన ప్రకారం అన్ని ప్రాంతాల్లో అక్రమ కట్టడాన్ని తక్షణమే కూల్చివేయాలి



**అల్లూరి జిల్లా: పాడేరు :**
మా కట్టడాలు తొలగింపు ప్రక్రియలో నిలుపుదల చేయడం సరికాదు. ఆదివాసి సంక్షేమ పరిషత్.274/16. ఆధ్వర్యంలో పాడేరు గ్రీవెన్స్ లో ఫిర్యాదు ఆదివాసి సంక్షేమ పరిషత్.274/16. ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏలో జరిగిన ప్రజా గ్రీవెన్స్ నందు జిల్లాలో అన్ని ప్రాంతాల్లోనే నాన్ ట్రైబర్ అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చివేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డిఆర్ఓ గారి ఫిర్యాదు చేయడం జరిగింది అనంతరం ఐటీడీఏ పాడేరు కార్యాలయంలో. సబ్ కలెక్టర్ పాడేరు వారి కార్యాలయంలో. జిల్లా కలెక్టర్ పాడేరు వారి కార్యాల్లో విడివిడిగా ఫిర్యాదు చేయడం జరిగిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తెలిపారు. జరిగిన కార్య కర్తల సమావేశంలో మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు రోడ్డు మైనింగ్ పేరుతో మొదటి హడావుడి చేసిన అధికారులు పార్టీల ఒత్తిడి కారణంగా అక్రమ కట్టడాలను కూల్చివేత ప్రక్రియ నిలుపుదల చేయడం జరిగింది అని అన్నారు. అయితే కోర్టు నిబంధన ఉల్లంఘించిన కొంతమంది రాజకీయ నాయకులు చెప్పినంత మాత్రాన అక్రమ కట్టడాలు కూల్చివేతను నిలుపుదల చేయడం సరికాదని ఆయన అన్నారు కొన్ని మండలాల్లో అధికారులు అక్రమ కట్టడాలు దారులకు నోటీసులు ఇచ్చి వాళ్ళ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తూ అక్రమ కట్టడాన్ని కూల్చకుండా జాప్యం చేస్తున్నారని వర్తింపారని చింతూరు డివిజన్ రంపచోడవరం డివిజన్ పాడేరు డివిజన్లో చాలా అక్రమ కట్టడాలు ఉన్నాయని వాటన్నిటిని పోల్చకపోతే అధికారులపై కోర్టు ధిక్కర కేసు వేస్తామని ఆయన హెచ్చరించారు. రాజకీయ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు వీళ్ల ఎవరు కోర్టు ఆదేశాలను పాటించాల్సిందేనని రాజకీయ పార్టీలు,ప్రతినిధులు చెప్పిన మాటలు విని అక్రమంగా తొలగింపు ప్రక్రియ కొనసాగించకపోతే రేపు జరగబోయే పరిణామాలకు న్యాయస్థానాలు తీసుకునే చట్టపైన పరమైన చర్యలకు బాధ్యులు కాక తప్పదని తెలియజేశారు. ముఖ్యంగా పాడేరు లో ఉన్న కొంతమంది రాజకీయ నాయకులు జరిగిన యాతరలుతో కుమ్మక్కై వారి వద్ద నుంచి లక్ష రూపాయలు డబ్బులు వసూలు చేస్తూ మీకేమి కాదంటూ భరోసా ఇస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని అన్నారు. అదేవిధంగా రంపచోడవరం డివిజన్లో ఎమ్మెల్యే గారి సొంత మండలం అయిన అడ్డతీగల మండలంలో కేంద్రంలో కొంతమంది దళారులు గిరిజన యాత్రలకు. రెవెన్యూ అధికారులు మరో పార్టీ నాయకులకు మధ్య బ్రోకర్లుగా పని చేస్తున్న గిరిజన యాత్రలకు నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని. అలాగే చింతూరు డివిజన్లో చింతూరు కేంద్రాల్లో ఎర్రంపేట ప్రాంతంలో చట్ట ప్రాంతాల్లో నోటీసులు ఇచ్చిన కొన్నిచోట్ల మార్కింగ్ చేసి వాటిని కూడా కూల్చకుండా రెవెన్యూ పంచాయతీ అధికారులు సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. దీనిపై దశలవారీగా ఉద్యమం ఆదివాసి సంక్షేమ పరిషత్తు చేయబోతుందని ఈ ఉద్యమానికి ఆదివాసులందరూ ఐక్యంగా తరలిరావాలని పిలుపునిచ్చారని ఈ సందర్భంగా అక్రమ కట్టడాలు తొలగింపుకు సందర్భంగా కరపత్రాలు పాడేరులో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిస్థితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు. ఆదివాసి సంక్షేమ పరిషత్ అల్లూరి జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు. అల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు చందా లోహిదాసులు. పీతా ప్రసాద్. పరదా సోమరాజు. సారవు బుల్లి దొర. పరదా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను. వంతల నాగేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు..

రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు నాన్ ట్రైబల్ వద్ద నీ భార్య డబ్బులు వసూలు చేసి అక్రమ కట్టడాలు కోల్పకుండా వదిలేసారని ఈ సందర్భంగా విమర్శించారు స్వయంగా చింతూరు ఐటీడీఏ పీఓ గారే నాన్ ట్రైబల్ అక్రమ దారులతో సమావేశం ఏర్పాటు చేసి ఇది పోలవరం ముంపు ప్రాంతం ఎక్కడ ఎవరు తొలగించరు మీరే డ్రైనేజీకి దాటి. ఇక్కడ ప్రోక్లెయిన్సు బిల్ రోజర్లు ఏమీ రావు అని భరోసా ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. అయితే ప్రస్తుతం జరిగిన కొన్ని అక్రమ కట్టడాల తొలగింపు రోడ్డు మైనింగ్ పేరుతో మాత్రమే జరిగిందని కానీ కోర్టు ఉత్తర్వులు ప్రకారం కేవలం ఆర్ అండ్ బి స్థలాలు అక్రమ మాత్రమే కాదు చెరువులు కాలువలు ప్రజా అవసరాలకు ఆ సంబంధించిన కమ్యూనిటీ స్థలాలు స్మశాన వాటికలు ఇతర జనవాసాల్లో గల కాళీ ప్రదేశాల్లోని అక్రమ కట్టడాలు తొలగించాలని గౌరవ హైకోర్టు ఉత్తర్వులు పేర్కొంది. కానీ అసలైన ఉత్తర్వులు పక్కనపెట్టి కొన్నిచోట్ల రోడ్డు మైనింగ్ పేరుతో తూతూ మంత్రం గా అక్కడక్కడ కూల్చివేతలు చేసి.




### తెలంగాణ లో నెల రోజుల పాటు

# ఆపరేషన్ ముస్కాన్ -XI

**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, జూన్ 27,** తప్పిపోయిన, అనాథలైన , అక్రమ రవాణా చేయబడుతున్న పిల్లలను గుర్తించి, రక్షించి, వారికి పునరావాసం కల్పించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ చేపట్టిన నెలరోజుల జాతీయ కార్యక్రమమైన ఆపరేషన్ ముస్కాన్-XI తెలంగాణ రాష్ట్రంలో జూలై 1 నుండి జూలై 31వరకు నిర్వహించనున్నట్లు మహిళా భద్రతా విభాగం అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చారు సిన్హా అన్నారు. హైదరాబాద్లోని సిఐడి కాన్ఫరెన్స్ హాల్లో అడిషనల్ డిజిపి చారు సిన్హా అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఆన్లైన్ కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయడానికి 706 మంది పోలీసు సిబ్బందితో కూడిన 121 సబ్-డివిజనల్ పోలీసు బృందాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ బృందాలు మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, ఆరోగ్య శాఖ, జిల్లా శిశు సంరక్షణ యూనిట్లు , శిశు సంక్షేమ కమిటీలు ,వివిధ స్వచ్ఛంద సంస్థలతో సమన్వయంతో పని చేస్తాయన్నారు. ఈ సమావేశంలో బాల కార్మికులు, బాల భిక్షాటన వంటి సమస్యలపై చర్చించారు. బాలల రక్షణ , పునరావాసానికి సంబంధించి ఇంటర్-ఏజెన్సీ సమన్వయం, రెస్క్యూ ప్రోటోకాల్‌లు, చట్టపరమైన పునరావాస ప్రక్రియలు, డేటా నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్, తెలంగాణ న్యాయ సేవాధికారం, కార్మిక శాఖ, విద్యా శాఖ, ప్రజారోగ్యం , కుటుంబ సంక్షేమ శాఖ, బాలల గృహాలు, సెల్, బాలల రక్షణ నిపుణులు, , అంతర్జాతీయ జస్టిస్ మిషన్, దివ్య దిశ, వై ఛాయిసెస్ ఫౌండేషన్, స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్లు మానవ అక్రమ రవాణా నిరోధక బృందాలు, సబ్-డివిజనల్ ముస్కాన్ బృందాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## కార్మికులకు అన్ని విధాల అండగా ఉంటా


**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**కుత్బుల్లాపూర్, జూన్ 27, :** కార్మికులకు అన్ని విధాల అండగా ఉంటానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం "కిడ్జ్ ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ" గాజులరామారం పరిధిలోని లో నాదిష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి సెక్యూరిటీ సూపర్వైజర్ గా పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ లో సెక్యూరిటీ సూపర్వైజర్ గా మానేయడంతో నాదిష్ అనే కార్మికుడికి ఈ సంవత్సరం మార్చ్ నెల వేతనం రూ.24,000 వేలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజ మాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా నాదిష్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. దీంతో సెక్యూరిటీ కార్మికుడు నాదిష్ తోటి సెక్యూరిటీ కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ని ఆశ్రయించి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి నాదిష్ కి రావలసిన వేతనం రూ. 24,000 వేలు ఇప్పించడం జరిగింది. కార్మికుడు నాదిష్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు...



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## జగన్నాథ రథయాత్రలో అపశృతి.. జనంపైకి ఏనుగు దూసుకెళ్లడంతో తొక్కిసలాట





**పూరీ జగన్నాథు** నేడు జగన్నాథుడి రథయాత్ర .ప్రతి ఏటా ఆషాఢ శుద్ధ విదియ నాడు జరిగే రథయాత్రను దేశ వ్యాప్తంగా భక్తులు ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఇవాళ పలు ప్రధాన నగరాల్లో జగన్నాథుడి రథయాత్రకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో గుజరాత్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. గుజరాత్‌లోని గోల్‌వాడ వద్ద జగన్నాథుడి రథయాత్ర నిర్వహిఁచారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రథయాత్ర కోసం తీసుకొచ్చిన ఓ ఏనుగు జనసమూహాన్ని చూసి బీభత్సం సృష్టించింది. అదుపుతప్పి జనంపైకి దూసుకెళ్లింది. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏనుగు దాడి నుంచి తప్పించుకునేందుకు ఎక్కడివారు అక్కడ పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆ ఏనుగును అదుపు చేశారు. తొక్కిసలాటలో గాయపడిన భక్తులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

## వైభవంగా ప్రారంభమైన బోనాలు కిక్కిరిసిన కోట



తొలిరోజే రెండు లక్షల మంది భక్తులు.. పట్టువస్త్రాలు సమర్పించిన స్పీకర్, మంత్రులు

హైదరాబాద్: గోల్కొండ కోటలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద మంత్రాలతో, ఊరేగింపులతో, శివసత్తులు, పోతరాజుల నృత్యాలతో కోట హోరెత్తింది. ఆధ్మాత్మిక శోభను సంతరించుకుంది. జగదాంబిక అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వచ్చిన భక్తులతో కోట కిక్కిరిసింది. తొలిరోజే 2 లక్షల మంది అమ్మవారిని దర్శించు కున్నారని నిర్వాహకులు తెలిపారు. సంప్రదాయం ప్రకారం స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల నిర్వహణకుగాను జగదాంబిక ట్రస్టు బోర్డు సభ్యులకు రూ. 11.50 లక్షల చెక్కును మంత్రులు అందజేశారు. ఈసారి అదనంగా రూ.20 కోట్లు - మంత్రులు పొన్నం, కొండాబోనాలను చూసేందుకు దేశవ్యాప్తంగా కాకుండా విదేశాల నుంచి కూడా వస్తున్నారని ఈసారి రూ.20కోట్లు అదనపు బడ్జెట్‌ను విడుదల చేసి నట్లు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ తెలిపారు. పూజల అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ సంవత్సరం ప్రత్యేక బడ్జెట్ కేటాయించామన్నారు. మతాలకు అతీతంగా బోనాలను నిర్వహించ డం సంతోషకమన్నారు. బోనం సమర్పించిన ప్రముఖులు- ఎమ్మెల్సీ విజయశాంతిఅమ్మవారికి ప్రత్యేక బోనం సమర్పించారు. తాను ఎమ్మెల్సీ అయిన తర్వాత తొలి బోనం ఎత్తుకోవడం సంతోషంగా ఉందన్నారు.- జాగృతి అధ్యక్షు రాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా బోనం సమర్పించారు. అమ్మ తెలంగాణ ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్, కలెక్టర్ హరిచందన, పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, మేయర్ విజయలక్ష్మి, వీహెచ్, బీజేపీ నాయకురాలు మాధవీలత అమ్మవారిని దర్శించుకున్నారు.

## రేషన్ డీలర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి : రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి జంగయ్య



**వెల్దండ, జూన్ 27 :** ప్రతి నెల రేషన్ బియ్యం ఇచ్చే క్రమంలో డీలర్లు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం బారిన పడుతున్నారని, అనారోగ్యం కారణాలతో మృతి చెందిన రేషన్ డీలర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వెల్దండ మండల అధ్యక్షుడు జంగయ్య కోరారు. ఇటీవల వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తాండ రేషన్ డీలర్ గమ్లి భర్త తావుర్యా నాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శుక్రవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని రేషన్ డీలర్ గమ్లికి అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. రేషన్ డీలర్ గమ్లి భర్త తావుర్యా నాయక్ మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు నరసింహ, బాలరాజు, చంద్రశేఖర్, వెంకటయ్య, జగదీశ్వర్, ఆర్కే గౌడ్, మల్లేష్, గణపతి, లశ్రీనివాసులు, గోపాల్, తదితరులున్నారు

## కోడలిపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన మామ గోతిలో మృతదేహం పూడ్చివేత

**ఫరీదాబాద్:** ఒక వ్యక్తి తన కోడలిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమెను చంపిన తర్వాత ఇంటి వద్ద తవ్విన పది అడుగుల గోతిలో కోడలి మృతదేహాన్ని పూడ్చిపెట్టాడు. (%ఔశీఝఱఅ ఖఱశ్రీశ్రీవస దీబతీఱవస%) ఆమె కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేసిన పోలీసులు అత్తింటి వారిని అరెస్ట్ చేశారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్ జిల్లా షికోహాబాద్‌కు చెందిన 24 ఏళ్ల మహిళకు ఫరీదాబాద్‌కు చెందిన వ్యక్తితో 2023 జూలైలో పెళ్లి జరిగింది.కాగా, పెళ్లైన నాటి నుంచి అదనపు కట్నం కోసం అత్తింటి వారు ఆ మహిళను వేధించారు. ఈ నేపథ్యంలో ఆమెను చంపాలని ప్లాన్ చేశారు. ఏప్రిల్ 14న ఉత్తరప్రదేశ్‌లో జరిగిన వివాహం కోసం మహిళ అత్త అక్కడకు వెళ్లింది. ఏప్రిల్ 21న రాత్రివేళ నిద్రమాత్రలు కలిపిన ఆహారాన్ని భార్య, సోదరికి ఆ మహిళ భర్త వడ్డించాడు. ఆహారం తిన్న తర్వాత వారిద్దరూ వేర్వేరు అంతస్తుల్లోని గదుల్లో మత్తుగా నిద్రించారు.మరోవైపు ప్లాన్‌లో భాగంగా కోడలిని చంపేందుకు ఆమె నిద్రించిన గదిలోకి మామ ప్రవేశించాడు.



స్పృహలో లేని కోడలిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఆమెను హత్య చేశాడు. కుమారుడితో కలిసి కోడలి మృతదేహాన్ని ఇంటి బయటకు తెచ్చాడు. డ్రైనేజీ పిట్ కోసమంటూ ముందుగా తవ్వి ఉంచిన పది అడుగుల లోతైన గోతిలో ఆమె మృతదేహాన్ని ఉంచి పూడ్చివేశారు. ఆ తర్వాత దానిపై కాంక్రీట్ స్లాబ్ నిర్మించారు.కాగా, తన కోడలు కనిపించడం లేదని ఏప్రిల్ 25న పోలీసులకు మామ ఫిర్యాదు చేశాడు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే అత్తింటి వారే ఆ మహిళను హత్య చేసి మృతదేహాన్ని గోతిలో పాతిపెట్టినట్లు రెండు నెలల తర్వాత పోలీసులు తెలుసుకున్నారు. జూన్ 21న జేసీబీతో అక్కడ తవ్వించి కుళ్లిన మహిళ మృతదేహాన్ని వెలికితీశారు.మామను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా కోడలిపై అత్యాచారానికి పాల్పడిన తర్వాత హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో మామతోపాటు మహిళ భర్త, అత్త, ఆమె కుమార్తెను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని కస్టడీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి : ఏఐటీయూసీ అధ్యక్షుడు ఎస్ మల్లేష్

**అచ్చంపేట రూరల్, జూన్ 27 :** ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లేష్ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో అచ్చంపేట ఎంఈఓ ఆఫీసులో ఉన్న స్ట్రాంగ్ టీచర్ రఘుకు మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ సమ్మె నోటీసు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లేష్ మాట్లాడుతూ.. జులై 9 వ తేదీనాడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి మధ్యాహ్న భోజనం వర్కర్స్ కూడా పాల్గొంటున్నారని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికులపై పని భారం మోపిందని అన్నారు.గతంలో రోజుకు ఒక కార్మికుడు




ఎనిమిది గంటలు పని చేస్తే ప్రస్తుతం మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలని లేబర్ కోడులు తెలియజేస్తున్నాయని అన్నారు. ధరలను అదుపు చేయలేక ధరలు పెంచడం వలన కార్మికులపై భారాలు పడుతున్నాయని అన్నారు మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు.సంవత్సరంలో రెండు జతల కాటన్ బట్టలు ఇవ్వాలని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ తాలూకా కార్యదర్శి పెర్ముల గోపాల్ మధ్యాహ్న భోజన కార్మికులు కలమ్మ, రాములమ్మ, అచ్చమ్మ, పార్వతమ్మ, లలిత, అలివేల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడం నుంచి కిరణ్‌డోల్‌కు రైల్వేలైన్.. నక్సల్ ప్రభావిత బస్తర్‌లో తుది దశకు సర్వే

**చత్తీస్‌ఘడ్** నక్సల్ ప్రభావిత బస్తర్ జిల్లాలో రైలు కూత వినబడే రోజు దగ్గరలోనే ఉన్నది. తెలంగాణ, చత్తీస్‌ఘడ్ మధ్య సుమారు 160 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌నిర్మాణం కోసం తుది దశ సర్వే చేపట్టారు. ఈ ప్రాజెక్టుతో సుక్మా, దంతెవాడ, బీజాపూర్ జిల్లాలకు తొలిసారి రైల్వే సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణలోని కొత్తగూడం నుంచి చత్తీస్‌ఘడ్‌లోని కిరణ్‌డోల్‌కు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. సుమారు 160 కిలోమీటర్ల దూరం కోసం లొకేషన్ సర్వే చేపట్టారు.అత్యాధునిక లైడార్ టెక్నాలజీ ద్వారా రూట్ సర్వే చేపట్టినట్లు భారతీయ రైల్వే శాఖ తెలిపింది. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు మానిటర్ చేస్తున్నారు. ప్రాంతీయ అభివృద్ధి, జాతీయ భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. విద్య, ఆరోగ్యం, వాణిజ్యం, స్వయం సమృద్ధి దివగా బస్తర్ అడుగులు వేస్తుందని, దాని కోసమే ఈ ప్రాజెక్టు



చేపట్టినట్లు చెబుతున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఈ రైల్వే లైన్ నిర్మిస్తారు. దీంట్లో సుమారు 138 కిలోమీటర్లు చత్తీస్‌ఘడ్ లోనే ఉంటుంది. గిరిజన ప్రాంతాలే ఎక్కువగా ఉంటాయి.చాలా చోట్ల సర్వే వర్క్ వేగంగా జరుగుతున్నా.. దంతెవాడ, బీజాపూర్‌లో మాత్రం అవరోధాలు ఎదురవుతున్నాయి. దంతెవాడలోని 26 కిలోమీటర్లు, బీజాపూర్‌లోని 35 కిలోమీటర్ల మేర సర్వే పూర్తి అయితేనే.. డీపీఆర్(డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్టు) సిద్ధం చేయనున్నట్లు రైల్వే శాక చెప్పింది. డ్రోన్లు, విమానాల ద్వారా లైడార్ సర్వే నిర్వహించారు. ప్రతిపాదిత రైల్వే లైన్ మార్గంలో ఉన్న కొండలు, గుట్టలు, నదులు, అడవులను మ్యాపింగ్ చేయనున్నారు. డీపీఆర్ వచ్చాక రైల్వే ట్రాక్‌ల నిర్మాణం ప్రారంభించనున్నారు.

## ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుంది : హరీష్‌రావు

**సంగారెడ్డి :** ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం హరీష్‌రావును కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ జీవితాలు దయనీయంగా మారాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడాలని వారు కోరారు.ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని మండపడ్డారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం



లేదని విమర్శించారు.ఆటో కార్మికులు తమ ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారని హరీష్‌రావు అన్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆటో కార్మికులు తమ కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ మాట్లాడిందని గుర్తుచేశారు.కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ఆటో కార్మికులకు కేసీఆర్ అండగా ఉంటారని హరీష్‌రావు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలని సూచించారు .అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాది రూ.12 వేల చొప్పున రెండేళ్లుగా ఒక్కో ఆటో కార్మికుడికి బాకీపడిన రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## భర్త హత్యకు ప్రతీకారం.. శపథం చేసి మరీ చంపింది

**కర్ణాటక** భర్తను చంపిన వారిని చంపేంత వరకు తాను తాళి బొట్టు తియ్యనని ఓ మహిళ శపథం చేసింది. భర్త హత్యకు ప్రతీకారం తీర్చుకోవడానికి ఏకంగా ముగ్గురిని చంపింది. ఈ సంఘటన కర్ణాటకలోని కలబురగిలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కలబురగికి చెందిన రౌడీ షీటర్ సోమ.. గత సంవత్సరం నవంబర్ 12వ తేదీన హత్యకు గురయ్యాడు. సిద్ధార్థ్ తుగడి, జగదీష్, అన్నప్పలు సోమను చంపేశారు. ఈ విషయం తెలిసి సోమ భార్య భాగ్యశ్రీ ఆగ్రహంతో ఊగిపోయింది.భర్త శవంపై ఓ శపథం చేసింది. 'నిన్ను చంపిన ఆ ముగ్గుర్ని చంపేవరకు నా తాళి బొట్టు తియ్యను' అంది. సోమ మర్డర్ కేసులో ఆ ముగ్గురు జైలుకు వెళ్లారు. భాగ్యశ్రీ, సోమ సోదరులు ఈరన్న, నాగరాజ్ ఆ ముగ్గురు ఎప్పుడు బయటకు వస్తారా అని ఎదురుచూస్తూ ఉన్నారు. మంగళవారం సిద్ధార్థ్, జగదీష్, అన్నప్పలు బెయిల్ మీద విడుదల అయి బయటకు వచ్చారు. ఈ విషయం సోమ గ్యాంగుకు తెలిసింది. భాగ్యశ్రీ, సోమ సోదరులు మర్డర్ ప్లాన్ వేశారు. తమ గ్యాంగును రంగంలోకి దింపారు.సిద్ధార్థ్, జగదీష్, అన్నప్పలు వారి సొంత దాబా దగ్గర ఉన్నారని మంగళవారం




అర్ధరాత్రి సోమ గ్యాంగుకు సమాచారం అందింది. సోమ గ్యాంగ్ ఆలస్యం చేయకుండా దాబా దగ్గరకు వెళ్లింది. వాళ్లు దాబాకు చేరుకునే సమయానికి జగదీష్, అన్నప్పలు అక్కడినుంచి వెళ్లిపోయారు. అక్కడ సిద్ధార్థ్, దాబాలో పని చేసే రమణ, రామచంద్ర ఉన్నారు. సోమ గ్యాంగ్ సిద్ధార్థ్‌పై దాడి చేసి చంపేసింది. దీంతో భయపడిపోయిన రమణ, రామచంద్ర పొలాల వైపు పరుగులు పెట్టారు.సోమ గ్యాంగు సభ్యులు చీకట్లో పరిగెడుతున్న వారి ముఖాలు గుర్తు పట్టలేకపోయారు. పరిగెడుతున్నది జగదీష్, అన్నప్పలు అనుకుని వెంబడించారు. వారిని చంపేశారు. అనంతరం అక్కడినుంచి వెళ్లిపోయారు. మర్డర్ల సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మూడు మర్డర్లతో సంబంధం ఉన్న 10 మందిని అరెస్ట్ చేశారు. భాగ్యశ్రీని కూడా అదుపులోకి తీసుకున్నారు.

## విష ప్రయోగం.. ఐదు పులులు మృతి

**కర్ణాటక** –కేరళ సరిహద్దుల్లో ఐదు పులులు మరణించాయి. మలై మహదేశ్వర వైల్డ్ లైఫ్ డివిజన్ లో తల్లి పులి, నాలుగు కూనలు మరణించాయి. వాటికి సమీపంలో ఓ ఆవు కళేబరాన్ని అధికారులు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు విషం పెట్టడం వల్లే ఈ పులులు మృతి చెందినట్లు తెలుస్తోంది . టైగర్ రిజర్వ్ లోపల పశువులను మేపుతున్న స్థానిక ప్రజల పనే అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.చనిపోయిన పులి కొన్ని రోజుల క్రితం ఒక ఆవును చంపినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఆ పగతోనే సమీప గ్రామస్థులు ఆవు కళేబరంలో విషం కలిపి పులికి ఎర వేసి ఉంటారని భావిస్తున్నారు. ఆ కళేబరం తిన్న పులులు చనిపోయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. శవపరీక్షలో కూడా విష ప్రయోగం వల్లే చనిపోయినట్లుగా తేలిందని చెప్పారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. మూడు రోజుల్లోగా నివేదిక



ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.కాగా, ప్రస్తుతం కర్ణాటకలో 563 పులులు ఉన్నాయి. మధ్యప్రదేశ్ తర్వాత దేశంలో రెండో స్థానంలో పులుల సంఖ్య కర్ణాటకలోనే ఉంది. ప్రభుత్వ స్థాయిలో పులుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ పశుసంపదను కాపాడుకోవడానికి మృగాలపై విషప్రయోగానికి వెళ్తున్నట్లు అటవీ శాఖ గుర్తించింది.

## కోల్‌కతాలో మరో దారుణ ఘటన.. న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

**పశ్చిమ బెంగాల్** రాష్ట్రం కోల్‌కతాలో మరో దారుణ ఘటన చోటు చేసుకుంది. కస్బా పరిసరాల్లో ఓ న్యాయ విద్యార్థిని పై సామూహిక అత్యాచారం జరిగింది. బుధవారం రాత్రి 7:30 నుంచి 8:50 గంటల మధ్య కాలేజ్ క్యాంపస్ లో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటి వరకూ ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టైన వారిలో ఇద్దరు విద్యార్థులు కాగా, మరో వ్యక్తి కళాశాల సిబ్బందిగా పేర్కొన్నారు. ఈ ఘటనపై కోల్‌కతా మేయర్ ఫిర్హాద్ హకీమ్ విలేకరులతో మాట్లాడుతూ.. ఇది చాలా తీవ్రమైన సంఘటన అని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఇంకా పూర్తి సమాచారం తనకు అందలేదని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ఈ ఘటనపై బీజేపీ తీవ్ర స్థాయిలో స్పందించింది. ఈ మేరకు రాష్ట్రంలోని మమతా బెనర్జీ నేతృతంలోని తృణమూల్ ప్రభుత్వంపై విమర్శలు చేసింది. రాష్ట్రంలో మహిళలు, విద్యార్థినులకు భద్రత కరవైందని




ధ్వజమెత్తింది. కాగా, 2024 ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జీకార్ ఆసుపత్రిలో సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కాగా ఆర్‌జీకార్ దవాఖాన డాక్టర్లు, వైద్య విద్యార్థులు సుదీర్ఘకాలం ఆందోళనలు నిర్వహించారు. ఘటన అనంతరం ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఈ కేసును సీబీఐ విచారించింది. ప్రధాన నిందితుడిగా సంజయ్ రాయ్ పేరును ఛార్జ్‌షీట్‌లో చేర్చి కోర్టుకు సమర్పించింది. దీనిపై విచారణ జరిపిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. సంజయ్ రాయ్‌ని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు దోషికి జీవితఖైదు విధించింది. ఈ ఘటన మరవకముందే ఇప్పుడు మరో విద్యార్థినిపై అత్యాచారం ఘటన వెలుగు చూడటం ఆందోళన కలిగిస్తోంది.

## టాటా గ్రూప్ కీలక నిర్ణయం.. విమాన ప్రమాద బాధితుల కోసం రూ.500 కోట్లతో ట్రస్ట్

**అహ్మదాబాద్** ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై టాటా గ్రూప్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రమాద బాధిత కుటుంబాలకఆర్థిక సాయం అందించేందుకు ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని టాటా సన్స్ నిర్ణయించింది. ఇందుకోసం బోర్డును అనుమతి కోరినట్లు తెలిసింది. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతి కోరినట్లు సమాచారం. జూన్ 12న జరిగిన విషాదం తర్వాత గురువారం జరిగిన మొదటి బోర్డు సమావేశంలో ఈ ప్రతిపాదనను తీసుకొచ్చారు అధికారుల సమాచారం ప్రకారం.. ఈ ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో ప్రమాదంలో మరణించిన 271 బాధిత కుటుంబాలకు పరిహారం అందించనున్నారు. అంతేకాదు, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, ప్రమాదం జరిగిన సమీపంలో దెబ్బతిన్న మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు ఈ ట్రస్ట్ ద్వారా చేపట్టనున్నారు. మిగిలిన మూల ధన సొమ్మును బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చేందుకు వినియోగించాలని సంస్థ భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసి.. దేశ, విదేశాల్లోని బాధితుల కుటుంబాలకు నేరుగా సహాయం అం



దించే ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ) పీబీ బాలాజీ నేతృత్వం వహిస్తారు.జూన్ 12న ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ రకానికి చెందిన విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరింది. మధ్యాహ్నం 1:30 గంటలకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో టేకాఫ్ అయిన విమానం నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై కుప్పకూలింది. విమానం కూలిన వెంటనే 1000 డిగ్రీల ఉష్ణోగ్రతతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బంది మొత్తం 242 మంది ఉన్నారు. అందులో 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు ఇక విమానం మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలడంతో అందులోని కొందరు మెడికోలు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో మొత్తం 270 మందికిపైగా మరణించారు. ఈ విమాన దుర్ఘటనను టాటా యాజమాన్యం చాలా సీరియస్‌గా తీసుకుందది. సంస్థకు ఈ ఘటన పెనుసవాలుగా మారడంతో ఛైర్మన్ చంద్రశేఖరన్ స్వయంగా రంగంలోకి దిగారు. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రత, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటి కీలక అంశాలను ఆయన నేరుగా పర్యవేక్షించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## ఇద్దరు కుమార్తెలపై.. ఐదేళ్లుగా తండ్రి అత్యాచారం, అరెస్ట్


జైపూర్: ఇద్దరు కుమార్తెలపై ఐదేళ్లుగా తండ్రి అత్యాచారానికి పాల్పడ్డాడు. వారు అనారోగ్యం చెందడంతో తల్లి ఆసుపత్రికి తీసుకెళ్లింది. ఈ సందర్భంగా ఈ దారుణం గురించి బయట పడింది. దీంతో ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ సంఘటన జరిగింది. జూన్ 20న కడుపు నొప్పితో బాధపడుతున్న ఇద్దరు కుమార్తెలను వారి తల్లి ఆసుపత్రికి తీసుకెళ్లింది. డాక్టర్ ఆరా తీయగా గత ఐదేళ్లుగా తండ్రి తమపై అత్యాచారానికి పాల్పడినట్లు మైనర్ బాలికలు తెలిపారు. కడుపులో నొప్పితోపాటు మానసిక ఒత్తిడితో బాధపడుతున్నట్లు వారు చెప్పారు. ఇది తెలుసుకుని డాక్టర్, బాలికల తల్లి షాక్ అయ్యారు.కాగా, బాల కార్మికులు, బాలల లైంగిక హింసకు వ్యతిరేకంగా పనిచేస్తున్న అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ అనే సంస్థకు ఆస్రా ఫౌండేషన్ నుంచి జూన్ 21న ఈ సమాచారం తెలిసింది. దీంతో బాధిత బాలికలు, ఆమె తల్లిని సురక్షిత ప్రాంతానికి




రప్పించారు. జరిగిన దారుణం గురించి తెలుసుకుని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోవైపు ఇద్దరు కూతుళ్లపై ఐదేళ్లుగా తండ్రి అత్యాచారానికి పాల్పడం గురించి ఆ ఎన్జీవో సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆ బాలికలను మెడికల్ బోర్డు పరీక్షించింది. మెడికల్ రిపోర్ట్స్‌లో ఈ దారుణం నిర్ధారణ అయ్యింది. ఈ నేపథ్యంలో బాలికల తండ్రిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

## భారత్‌లోనే బ్రిటన్ ఫైటర్ జెట్.. రిపేర్ల కోసం త్వరలో బ్రిటన్ నుంచి 40 మంది ఇంజినీర్ల బృందం రాక

**తిరువనంతపురం** ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానాల లో ఒకటైన బ్రిటన్ దేశానికి చెందిన ఎఫ్-35 బీ ఇంకా కేరళ తిరువనంతపురం ఎయిర్‌పోర్టు లోనే ఉంది. సాంకేతిక సమస్య కారణంగా ల్యాండ్ అయిన ఈ జెట్ 13 రోజులు గడుస్తున్నా ఇంకా గాల్లోకి ఎగరలేదు.జెట్‌లో తలెత్తిన సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటి వరకూ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దీంతో చేసేదేమీ లేక ప్రత్యేక టెక్నీషియన్లు, ఇంజినీర్లతో కూడిన 40 మంది సభ్యుల బృందాన్ని యూకే నేవీ రంగంలోకి దింపుతోంది. ఈ బృందం త్వరలోనే కేరళకు రానున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ ఆరుబయట ఉన్న ఈ యుద్ధ విమానాన్ని హ్యాంగర్‌కు తరలించేందుకు ప్రత్యేక ట్రాలీని కూడా యూకే నుంచి తెప్పించారు. ఈ జెట్‌ను రిపేర్ల కోసం ఉద్దేశించిన ప్రత్యేక ఎయిర్ ఇండియా హ్యాంగర్‌లోకి తరలించే అవకాశం ఉంది.బ్రిటన్ దేశానికి చెందిన హెచ్ఎంఎస్ ప్రిన్స్ ఆఫ్ వేల్స్ క్యారియర్ ఇటీవల ఇండో-పసిఫిక్ రీజియన్‌లో భారత నేవీతో కలిసి సంయుక్తంగా యుద్ధ విన్యాసాలు చేసింది. బ్రిటన్ రాయల్ నేవీకి చెందిన ఆ నౌకలోని యుద్ధ విమానం ఎఫ్-35 ఇంధనం



తగ్గడంతో జూన్ 14న తిరువనంతపురంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యిందని ముందుగా వార్తలు వినిపించాయి. అయితే, ఇన్ని రోజులు అది ఇక్కడే ఉండటంతో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లు తెలిసింది.ఆ ఫైటర్ జెట్‌లో సమస్యను సరిచేసిన తర్వాత తిరిగి హెచ్ఎంఎస్ ప్రిన్స్ ఆఫ్ వేల్స్ పైకి చేర్చేందుకు ప్రయత్నాలు జరుగు తున్నాయి. ప్రస్తుతం ఈ ఫైటర్‌జెట్‌కు సీఐఎస్ఎఫ్ భద్రత కల్పిస్తున్నది. మన దేశంలో ఓ విదేశీ యుద్ధ విమానం ఐదు రోజులపాటు నిలిచిపోవడం, అందులోనూ ఎఫ్-35 లాంటి 5వ తరం స్టెల్త్‌జెట్ మోరాయించడం సాధారణ విషయం కాదు.ఈ విమానం షార్ట్ టేకాఫ్‌తోపాటు వర్టికల్ ల్యాండింగ్ అవుతుంది. అమెరికా సహా అతికొద్ది దేశాల ఎయిర్‌ఫోర్సుల వద్దే ఈ ఫైటర్ జెట్ ఉంది. అంతటి శక్తివంతమైన ఈ జెట్ ఇన్ని రోజుల పాటూ నెట్టింట మీమ్స్ పేలుతున్నాయి. ఈ యుద్ధ విమానంసేల్‌కు ఉంది అంటూ నెట్టింట పోస్టులు దర్శనమిస్తున్నాయి. ఈ ఫైటర్ జెట్ అమ్మకానికి వచ్చింది.. ఎవరైనా కొంటారా..? అంటూ నెటిజన్లు నెట్టింట తెగ పోస్టులు పెడుతున్నారు. 110 మిలియన్ డాలర్ల జెట్‌ను కేవలం 40 మిలియన్ డాలర్లకే పొందొచ్చంటూ జోకులు వేస్తున్నారు

## ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఉట్నూర్ :** ప్రజలందరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని జిల్లా ఇన్ ఛార్జ్ జూపల్లి కృష్ణారావు అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలో జిల్లా ఆస్పత్రిలో 50 బెడ్స్ నుండి 100 బెడ్స్ గా రూ.13కోట్ల 75లక్షలతో అప్ గ్రేడేషన్ శుక్రవారం ప్రారంభించారు. కాగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్సీ విఠల్ లతో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రజలు ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఆస్పత్రిలో డాక్టర్లు, సిబ్బంది ఉద్యోగాలను భర్తీ చేసేందుకు సంబంధిత శాఖ మంత్రితో చర్చించి కృషి చేస్తానని పేర్కొన్నారు. అందరూ ఆరోగ్యంపై దృష్టిలో పెట్టుకొని రోగాల బారిన పడకుండా మంచి నాన్యమైన ఆహారం తీసుకోవాలని, రోగాలతో హాస్పిటల్ కి రాలేని పరిస్థితులు రావాలన్నారు.పూర్తి ఉచితంగా విద్యను అందించేందుకు ప్రభుత్వం ఖానాపూర్ నియోజకవర్గానికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై డోర్ టూ డోర్ సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను ఆదేశించారు. ఆ సమయంలో బోయవాడకి చెందిన పరమేశ్వరి సర్ మా పిల్లలకు చదువులో, జాబ్స్ లలో అవకాశం కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రి స్పందిస్తూ ఉద్యోగాల విషయంలో నైపుణ్యాలు ఉండాలని ప్రభుత్వ నోటిఫికేషన్ లకు పూర్తి స్థాయిలో చదువుకోవాలని సూచించారు.అంత



కుముందు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఏజెన్సీకి తలమానికంగా ఉన్న ఉట్నూర్ ఆస్పత్రికి డాక్టర్లు, సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇక్కడికి డాక్టర్లు రావడం లేదన్నారు. ఈ పోస్టులకు మంజూరు చేయడంతో పాటుగా భర్తీ చేసి ఇక్కడ జాబ్స్ చేసే విధంగా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఇటీవల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం అకాల మరణంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. స్థానిక కేబీ కాంప్లెక్స్ పీఎమ్మర్సీ భవనంలో ఆదివాసి పెద్దలతో సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి ప్రోగ్రాం ఉదయం 10.45 జరగాల్సి ఉండగా కొన్ని కారణాలతో 2 గంటలకు ప్రోగ్రాం జరిగింది. మంత్రి ప్రోగ్రాం కోసం ఉదయం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆదివాసి నాయకులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ జాదవ్ ఉపేందర్, అధికారులు పాల్గొన్నారు.

## భారీ ఉగ్ర కుట్రను భగ్నం చేసిన పంజాబ్ పోలీసులు

చండీగఢ్: పాకిస్థాన్ ఐఎస్ఐ సహకారంతో భారీ ఉగ్రకుట్రను జరిగిన ప్లాన్‌ను పంజాబ్ పోలీసులు శుక్రవారంనాడు భగ్నం చేశారు. టెర్రర్ మాడ్యూల్ ఆటకట్టించారు. ఉగ్ర కుట్రకు పన్నాగం పన్నిన ఒక మైనర్‌తో సహా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. వీరిని బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ (%దీఖ×%)కు చెందిన వారిగా గుర్తించారు. భారీ ఉగ్రకుట్రను భగ్నం చేయడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడగలిగామని డీజీపీ గౌరవ్ యాదవ్ తెలిపారు. అమృత్‌సర్‌లో లక్షిత హత్యలు, పోలీసు స్టేషన్లపై దాడులకు ఈ టెర్రర్ మాడ్యూల్ ప్లాన్ చేసినట్టు చెప్పారు.'ఇంటెలిజెన్స్ సమాచారంతో రాష్ట్ర ప్రత్యేక ఆపరేషన్ సెల్ ఈ ఆపరేషన్ నిర్వహించింది. పాక్ ఐఎస్ఐ సహకారం కలిగిన బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ టెర్రర్ మాడ్యూల్‌ను విజయవంతంగా పట్టుకున్నాం. యూకేకు చెందిన నిషాన్ సింగ్, పాకిస్థాన్‌కు చెందిన టెర్రరిస్ట్ హర్విందర్ రిండాలు దీనిని ఆపరేట్ చేస్తున్నారు. బీకేఐతో అసోసియేషన్ కలిగిన ఒక





జువనైల్, మరో ఇద్దరిని అరెస్టు చేశాం' అని డీజీపీ తెలిపారు.ఈ ఆపరేషన్‌లో రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఒక పిస్తోలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని డీజీపీ చెప్పారు. పట్టుబడిన ఇద్దరిని అమృత్‌సర్ రూరల్‌కు చెందిన సెహజ్‌పాల్ సింగ్, విక్రమ్‌జిత్ సింగ్‌గా గుర్తించామని, మరో జువెనైల్ కూడా ఉన్నాడని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత, పేలుడు పదార్థాల చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మొహాలి పోలిస్ స్టేషన్‌ను ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు. రాష్ట్రంలో టెర్రర్ నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేసి, సంస్థాగత నేరాలను నిర్మూలించడం ద్వారా శాంతి, సామరస్య స్థాపనకు పంజాబ్ పోలీసులు కృతనిశ్చయంతో ఉన్నారని వివరించారు.దీనికి ముందు ఏప్రిల్‌లో పంజాబ్ పోలీసులు ఐఎస్ఐ సహకారం ఉన్న ఖలిస్థాన్ టెర్రర్ మాడ్యూల్‌కు చెందిన 13 మందిని అరెస్టు చేశారు. రెండు రాకెట్ ప్రొపెల్డ్ గ్రెనేడ్‌లు, రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఐఈడీలు, ఆర్‌డీఎక్స్, ఇతర మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

## హోమ్ కేర్‌లో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**సంగారెడ్డి, జూన్ 27 :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు హోమ్ కేర్‌లో నర్సింగ్ అసిస్టేంట్లుగా ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు మెడ్వాన్ డైరెక్టర్ మధుసూధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మెడ్వాన్ కార్యాలయంలో నిరుద్యోగ యువకులతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిం చారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి స్వంత కాళ్లపై నిలబడే విధంగా చేస్తున్న ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రతీ నెలా 30 మందికి శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. యువతను లైఫ్ సర్కిల్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధికి శిక్షణకు ఎంపిక చేశామన్నారు.అలాగే వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ, సేవలు అందించడంలో యువతకు సాధారికత కల్పించడానికి ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమన్నారు. ఈ శిక్షణ మూడు నెలల పాటు ఉంటుందని, మొదటి నెల తరగతి గది శిక్షణ, ఆ తర్వాత రెండు నెలలు ఆన్ జాబ్ శిక్షణ (ఒజేటీ) ఉంటుందన్నారు.ఒజేటీ సమయంలో రెలకు రూ.10వేల స్టైఫండ్ ఇస్తారని, దరఖాస్తుదారుల వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. శిక్షణ పూరె?న తర్వాత ప్రారంభవేతనం నెలకు రూ.17వేలు ఉంటుందని, ఉచిత హాస్టల్, భోజన సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని డైరెక్టర్ కోరారు. ఈ సమావేశంలో లైఫ్ సర్కిల్ ప్రతినిధి మధుకర్, మెడ్వాన్ కో-ఆర్డినేటర్లు సమీర్, స్వప్న, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.ఉమ్మడి ఆదిలాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో : కేసీఆర్ ప్రభుత్వంలో తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని, తల తిక్క పనులతోనే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారని, అందుకే కుప్పకూలిపోయిందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ%శా% ఫోన్ ట్యాపింగ్ లు చేయడం ఆదర్శ పాలన ఎట్లా అవుతుందనీ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు ఇతర అంశాల్లో కూడా కేసీఆర్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారన్నారు.

## స్కూటీని ఢీకొట్టిన టిప్పర్ లారీ.. తల్లి కండ్ల ముందే చిన్నారిపై నుంచి వెళ్లిన లారీ

**దుండిగల్, జూన్ 28:** రెప్పపాటు సమయంలో జరిగిన ప్రమాదంలో కన్నతల్లి కండ్ల ముందరే ఓ చిన్నారి దుర్మరణం చెందిన హృదయ విదారక సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన రాజు రెడ్డి, నిహారిక దంపతులకు కొడుకు అభిమన్యు రెడ్డి (6), కూతురు ఉన్నారు.రాజు కుటుంబం గత కొంత కాలం క్రితం ఉపాధి కోసం వలస వచ్చి నగర శివారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి, దుండిగల్ మున్సిపాలిటీలోని మల్లంపేట్ ఆకాష్ లేఔట్‌లో స్థిరపడింది. రాజు రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తుండగా, నిహారిక గృహిణి. అభిమన్యురెడ్డి బౌరం పేటలో గీతాంజలి స్కూల్లో ఒకటో తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగానే అభిమన్యురెడ్డిని ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో స్కూల్‌కు తీసుకువెళ్లేందుకు తన స్కూటీపై కొడుకును కూర్చోబెట్టుకున్న



నిహారిక ఇంటి నుంచి పాఠశాలకు బయలుదేరింది.కొద్దిసేపటి అనంతరం స్కూటీ పల్లవి స్కూల్ వద్దకు రాగానే వెనుక నుంచి కంకర లోడుతో దూసుకు వచ్చిన టిప్పర్ లారీ (టీఎస్ 15 యుఎఫ్ 4599) స్కూటీని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అభిమన్యు రెడ్డి రోడ్డుపై కుడివైపు పడిపోగా.. అతనిపై నుంచి టిప్పర్ లారీ టైర్లు దూసుకెళ్లాయి. దీంతో తల నుజ్జు నుజ్జై రెప్పపాటు సమయంలో అభిమన్యు రెడ్డి దుర్మరణం చెందాడు. కన్నుమూసి తెరిచేలోగా తన కొడుకు కానరాని లోకాలకు వెళ్లడంతో తల్లి రోదనలు మిన్నంటాయి. ఈ హృదయ విదారక దృశ్యం చూసే వాళ్లని సైతం కంటనీరు పెట్టించింది.సమాచారం అందుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, బాలుడు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది. కాగా పోలీసులు టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో నిహారిక సైతం గాయాలు కావడంతో చికిత్స కోసం ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రజల ఎజెండాను విస్మరిస్తున్న పాలకులు !

ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశుద్దితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్పు కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గు చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం





ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేక పోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్‌ను దెబ్బతీసారు. ఈ క్రమంలో ప్రజలకు మేలు చేసే విధంగా పాలనా తీరు మారాల్సి ఉంది. ప్రంతీయ పార్టీలకయినా, కాంగ్రెస్, బిజెపిలకయినా ఇదే వర్తిస్తుంది.

# అన్నపూర్ణ క్యాంటీన్...బిఆర్ఎస్ పథకమా ?

**• ఇప్పుడు ఇందిర పేరును పెట్టడంలో ఆంతర్యం • కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు**

**హైదరాబాద్,జూన్27:** ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందో అన్న ఆలోచన మాని పేర్లను మార్చే పనిలో పాలకులు పడ్డారు. గతంలో ఎపిలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును వైఎస్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీ జగన్ మార్చారు. కడను వైఎస్‌ఆర్‌గా మార్చారు. ఇప్పుడు తెలంగాణలో అవసరం లేకున్నా కొన్న పేర్లు మార్చడంపై ప్రజలు ఛీదరించుకుంటున్నారు. హైదరాబాద్ నగరంలోని రూ.5 అన్నపూర్ణ భోజన కేంద్రాలకు త్వరలోనే కొత్త రూపు రాబోతోంది. జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయం మేరకు, ఇవి ఇకపై 'ఇందిరా క్యాంటీన్లు'గా పిలుస్తారు. అన్నపూర్ణ అన్నది ఎంతోమంచి పేరు. దీనిని తొలగించి ఇందిర అని తగిలించడం బుద్ది తక్కువ పని తప్ప మరోటి కాదు. ఇలా మర్చామని ఎవరూ కోరలేదు. కెబిఆర్ పార్క పేరును మార్చాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. దానిని పట్టించుకోలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమయంలో ఈ భోజన కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి 'అన్నపూర్ణ' పేరుతో ప్రజలకు వినియోగంలో ఉన్నాయి.




అప్పుడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కేంద్రాల సంఖ్యను విస్తరించినప్పటికీ, పేరును మాత్రం మార్పు చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, ఈ కేంద్రాలకు ఇందిరా గాంధీ పేరిట 'ఇందిరా క్యాంటీన్లు'గా పునర్నామకరణ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం మధ్యాహ్న భోజనానికి మాత్రమే ఈ కేంద్రాలు సేవలందిస్తున్నాయి. త్వరలోనే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను కూడా రూ.5కే అందించేలా చర్యలు చేపడుతున్నారు. భోజన కేంద్రాల మెనూనూ తిరిగి డిజైన్ చేస్తున్నారు. ప్రతి ప్లేట్‌లో 400 గ్రాముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూరగాయ కూర, 15 గ్రాముల ఊరగాయను సమతుల్యంగా చేర్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇకపై ఈ కేంద్రాలను తాత్కాలిక షెడ్‌ల నుంచి శాశ్వత కట్టడాలుగా మార్చే పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం చాలా కేంద్రాలు తుప్పుపట్టిన షెడ్‌ల్లో, శిథిలావస్థలో ఉన్న గదుల్లో నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ఒక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తీసుకుంది. అందులో పేర్కొన్న సూచనల ఆధారంగా పునః నిర్మాణ చర్యలు చేపట్టనున్నారు. భవిష్యత్తులో కొత్త క్యాంటీన్లను కూడా ప్రారంభించాలన్న ఆలోచనతో ఉంది. ఇప్పటివరకు ఈ అన్నపూర్ణ కేంద్రాల ద్వారా దాదాపు 10 కోట్ల భోజనాలు పేదలకు అందించినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఆకలితో ఉన్న ప్రజలకు ఈ క్యాంటీన్లు పెద్ద ఆశ్రయంగా నిలిచినట్లు గుర్తు చేశారు. అయితే హఠాత్తుగా పేరు మార్చాలన్న తీరు మాత్రం విమర్శలకు గురవుతోంది. ఇదో పనికిమాలిన చర్యగానే అందరూ ఖండించాలి.




# విమాన ప్రమాద బాధితులకు సాయం

**• ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా**

**న్యూఢిల్లీ,జూన్27:** ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాటా ÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకొటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుం బాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది.

# జగన్నాథ రథయాత్ర సంబరం

**• భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు • తీరం వెంట సిసి కెమరాలతో పర్యవేక్షణ**

**పూరి,జూన్27:** ఒడిశాలోని పూరీలో జగన్నాథ రథయాత్ర అట్టహాసంగా, శోభాయమానంగా ప్రారంభమైంది. ఏటా ఆషాఢ మాసం శుక్ల పక్ష ద్వితీయ తిథి పర్వదినాన జగన్నాథుని రథయాత్రను చేపడతారు. ఈ విశ్వవ్యాప్త భారీ రథయాత్రను వీక్షించేందుకు ఇందులో పాల్గొనేందుకు దేశవిదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. పూరీనగర వీధులన్నీ జై జగన్నాథ్! అనే భక్తుల నినాదాలతో ప్రతిధ్వనించాయి. భారీ జనసందోహం రాకను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంతం వెంబడి విస్తృత స్థాయిలో బలగాలను మోహరించింది. నగరాన్ని హై-సెక్యూరిటీ జోన్‌గా మార్చారు. ఎఐ ఆధారిత నిఘా, రియల్ టైమ్ టెక్నాలజీతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సుందర రథంపై కొలువుదీరిన జగన్నాథుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి దేవి సుభద్రలు గుండిచా



ఆలయానికి ఊరేగింపుగా తరలివెళతారు. ఇక్కడ జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్రలు వారం రోజుల పాటు సేదతీరతారు. ఆ తర్వాత బహుదా యాత్ర ద్వారా ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు. కాగా, ఈ భారీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రభుత్వ యంత్రాంగం అత్యాధునిక భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసింది. పదివేలకు పైగా సిబ్బందిని తీరం వెంట మోహరించింది. కీలక ప్రాంతాలలో 275 కంటే ఎక్కువ ఎఐ ఆధారిత సిసి కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. భారీ జనసందోహం పాల్గొంటున్నందున్నఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి ఒడిశా పోలీసులు ఎనిమిది కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు దళాలతో సహా సుమారు 10,000 మంది సిబ్బందిని మోహరించారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ స్నిపర్ల సాయంతో గ్రాండ్ రోడ్డు వెంబడి రక్షణ బాధ్యతలను చేపట్టారు. తీరప్రాంత భద్రతను కోస్ట్ గార్డ్, భారత నావికాదళం నిర్వహిస్తున్నాయి. భద్రతా కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పూరీలో తొలిసారిగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఒడిశా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైబి ఖురానియా మాట్లాడుతూ, రియల్ టైమ్ పర్యవేక్షణ కోసం పట్టణం అంతటా, కోణార్క్‌కు వెళ్లే మార్గాల్లో 275 కి పైగా ఎఐ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు డ్రోన్లు, బాంబు స్క్వాడ్లు, యాంటీ-సాబోటేజ్ బృందాలు, డాగ్ స్క్వాడ్లు, మెరైన్ పోలీసులు కూడా విస్తృతమైన ఏర్పాట్లలో భాగమయ్యారు. ఉరుములు, ఈదురుగాలులు వీచే అవకాశమున్నందున, భారత వాతావరణ శాఖ పూరీతో సహా అనేక జిల్లాల్లో భక్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

## బోనాల పండగా కాంగ్రెస్ పండగా




**మెహిదిపట్నం, జూన్ 27 :** చారిత్రాత్మక గోల్కొండ కోట జగదాంబిక ఎల్లమ్మ ఆలయ బోనాల ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం గందరగోళంగా జరిగింది. గతంలో ఎన్నడూ లేనంత విధంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమం లంగర్ హౌస్ బస్తీ వాసులకు అవమానాన్ని మిగిల్చింది. గోల్కొండ బోనాల ప్రారంభ కార్యక్రమంలో లంగర్ హౌస్‌లో ఏర్పాటు చేసే వేదికపై రాజకీయ పార్టీలకు అతీతంగా గోల్కొండ ఆలయ మాజీ చైర్మన్‌లను, బస్తీ నాయకులను, ప్రభుత్వ శాఖల అధికారులను పిలిచి సన్మానించడం ఆనవాయితీగా వస్తుంది. దీనికి భిన్నంగా వేదికపైకి ఎవరిని పిలవకుండా కార్యక్రమం పూర్తి చేశారు .గురువారం వేదికపై జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ప్రస్తుత ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులతో పాటు కేవలం 6 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులే ఉండడం గమనార్హం. అంతేకాకుండా ప్రభుత్వ శాఖల అధికారులను కూడా వేదికపైకి పిలువలేకపోయారు. వేదిక కింద పోలీసులు రోప్ పార్టీని ఏర్పాటు చేసి ఎవరిని పైకి రాకుండా చేశారు. ఈ క్రమంలో అయోమయానికి గురైన కమిటీ సభ్యులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. జలమండలి, విద్యుత్, జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులందరూ వేదిక కింద సుమారు రెండు గంటల పాటు నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కూడా ఈ సందర్భంగా విస్మరించారు. దీంతో బోనాల ప్రారంభోత్సవ కార్యక్రమంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. లంగర్ హౌస్ బస్తీకి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రస్తుత కమిటీ తీరుపై మండిపడుతున్నారు. బోనాల పండుగ కార్యక్రమమా.? లేక కాంగ్రెస్ పార్టీ కార్యక్రమమా? అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రారంభమైన పూరీ జగన్నాథుని రథయాత్ర.. తరలి వచ్చిన భక్తజనం



**పూరీ జగన్నాథు** ప్రపంచ ప్రసిద్ధికెక్కిన పూరీ జగన్నాథుని రథయాత్ర ప్రారంభమైంది. ప్రతి ఏటా ఆషాఢ శుద్ధ విదియ నాడు జరిగే రథయాత్రను కన్నులారా వీక్షించేందుకు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ) తరలివచ్చారు. దీంతో పూరీ ( క్షేత్రం మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేల సంఖ్యలో భక్తులు 'జై జగన్నాథ్', 'హరిబోల్' నినాదాలతో రథం వెంట నడుస్తూ ముందుకు సాగుతున్నారు.ఈ వేడుకలో 12 లక్షల మందికిపైగా భక్తులు పాల్గొంటారని అధికారుల అంచనా. దానికి తగినట్లుగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఒడిశా ప్రభుత్వం.. తొలిసారిగా 275 ఏఐ కెమెరాలు, డ్రోన్ల ద్వారా రద్దీ నియంత్రణకు ఏర్పాట్లు చేసింది. 12 రోజుల పాటు కొనసాగనున్న ఈ వేడుకకు దేవస్థానం వారు దాదాపు రెండు నెలల ముందు నుంచే ఈ అవాంఛనీయ ఘటనలూ యాత్రకు ఏర్పాట్లు చేశారు సాధారణంగా హిందూ ఆలయాల్లో ఉత్సవ మూర్తులను ఊరేగిస్తారు. కానీ, దీనిక భిన్నంగా పూరీలో మూల విరాట్టునే గర్భగుడి నుంచి తీసుకొస్తారు. అంతేకాదు, ఏటా కొత్త రథాలను తయారు చేస్తారు అంతేకాదు,. రాజు బంగారు చీపురుతో ఊడ్చి రథయాత్రను ప్రారం భిస్తారు. లక్షలాది మంది భక్తులు రథాన్ని లాగుతారు. జగన్నాథుడు, బలభద్రుడు, తమ సోదరి సుభద్ర దేవిలతో కలిసి పెంచిన తల్లి గుండిచా ఆలయానికి ఊరేగింపుగా చేరుకుని.. అక్కడ వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత తిరిగి ఆలయానికి వస్తారు. ఈ యాత్రను చూడటం ఒక అదృష్టంగా భావిస్తారు.పూరీలో హై అలర్ట్, భారీ భద్రతభారీ జనసందోహం పాల్గొంటున్నందున్నఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి ఒడిశా పోలీసులు ఎనిమిది కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు దళాలతో సహా సుమారు 10,000 మంది సిబ్బందిని మోహరించారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ స్నిపర్ల సాయంతో గ్రాండ్ రోడ్డు వెంబడి రక్షణ బాధ్యతలను చేపట్టారు. తీరప్రాంత భద్రతను కోస్ట్ గార్డ్, భారత నావికాదళం నిర్వహిస్తున్నాయి. భద్రతా కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పూరీలో తొలిసారిగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఒడిశా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైబి ఖురానియా మాట్లాడుతూ, రియల్ టైమ్ పర్యవేక్షణ కోసం పట్టణం అంతటా, కోణార్క్‌కు వెళ్లే మార్గాల్లో 275 కి పైగా %ూ×%- ఎనేబుల్డ్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు డ్రోన్లు, బాంబు స్క్వాడ్లు, యాంటీ-సాబోటేజ్ బృందాలు, డాగ్ స్క్వాడ్లు, మెరైన్ పోలీసులు కూడా విస్తృతమైన ఏర్పాట్లలో భాగమయ్యారు. ఉరుములు, ఈదురుగాలులు వీచే అవకాశమున్నందున, భారత వాతావరణ శాఖ పూరీతో సహా అనేక జిల్లాల్లో భక్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

## ఫోన్ ట్యాపింగ్.. రోజుకొకరి విచారణ.. ఇదేమన్న డైలీ సీరియలా: ఎంపీ రఘునందన్



**హైదరాబాద్, జూన్ 27:** దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిద గుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్‌పై విమర్శలుకాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించుకోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమర్జెన్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు.మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళ్ళు లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.

## మోహిని చెరువు స్మశాన వాటిక అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**అంబర్‌పేట, జూన్ 27 :** బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని మోహిని చెరువు హిందూ శ్మశాన వాటికను డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులను పరిశీలించారు. స్మశాన వాటికలో రూ. 2.75 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని స్వయంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో అస్తికలు దాచేందుకు ఒక రూము, కాంపౌండ్ వాల్ పై షీట్లు, టాయిలెట్స్ ల నిర్మాణం, స్మశాన వాటికకు వచ్చిన వారు కూర్చునేందుకు బల్లలు తదితర పనులను చేస్తున్నారు. వీటిని పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అంత్యక్రియలకోసం వచ్చే ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు తప్పకుండా అందుబాటులో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ ప్రశాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బొల్లారంలో నూతనంగా నిర్మించిన పాఠశాల, కళాశాల భవనాలు ప్రారంభం



**బొల్లారం, జూన్ 27 :** కంటోన్మెంట్, బొల్లారంలోని ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల నూతన భవనాలను గ్లాండ్ ఫార్మా సంస్థ సహకారంతో సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల, కళాశాల భవనాలను శుక్రవారం గ్లాండ్ ఫార్మా మేనేజింగ్ ట్రస్టీ రఘు రామన్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ, ఎమ్మెల్యే శ్రీ గణేష్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. సిఎస్ఆర్ నిధుల కింద ల్యాండ్ ఫార్మా సంస్థ చేసిన సహకారం గొప్పదని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు రాజకీయాలలో, వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. మట్టిలో మాణిక్యాల లాంటి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల కళాశాలలోనే తయారవుతారని, కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతున్నట్లు, విద్యార్థులు కూడా ప్రయోజకులు అవుతున్నారని వెల్లడించారు.అనంతరం సంస్థ ట్రస్టీ రఘు రామన్ మాట్లాడుతూ.. నూతన పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు, అధునాతన సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు వారికి వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ, డీఈఓ కిషన్, ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డిప్యూటీ సెక్రెటరీ యాదగిరి, ఉపాధ్యాయులు ఫ్రెడ్రిక్, సంస్థ ప్రతినిధులు, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, జయ ప్రకాష్ పాల్గొన్నారు.

## నగరంలో యాంటీ బెగ్గింగ్ డ్రైవ్.. 221 మంది బిచ్చగాళ్ల గుర్తింపు

**గ్రేటర్ హైదరాబాద్** మున్సిపల్ కార్పోరేషన్ కి చెందిన అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విభాగం అధికారులు నగరంలోని బిచ్చగాళ్లను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. హైదరాబాద్‌ను బిచ్చగాళ్లు లేని నగరంగా మార్చాలనే ఉద్దేశంతో అధికారులు ఈ డ్రైవ్ నిర్వహించారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా యూసీడీ విభాగం అధికారులు బషీర్‌బాగ్, నాంపల్లి, సెక్రెటేరియట్, బేగంబజార్ ఏరియాల్లోని ట్రాఫిక్ జంక్షన్‌లు, ఫుట్‌పాత్‌లపై నిర్వాసితులుగా ఉన్న 221 మందిని గుర్తించారు. వారిలో 202 మందికి కౌన్సిలింగ్ వారి స్వస్థలాలకు పంపించారు. మరో 19 మంది తమకు ఎవరూ లేరని చెప్పడంతో వారికి నైట్ షెల్టర్లలో ఆశ్రయం కల్పించారు.ఈ యాంటీ బెగ్గింగ్ డ్రైవ్ ఇంతటితో ముగియలేదని, ఇక ముందు కూడా కొనసాగుతుందని, నగరంలోని అన్ని ప్రాంతాల్లో బిచ్చగాళ్లు లేకుండా చేయడమే తమ లక్ష్యమని జీహెచ్ఎంసీ యూసీడీ విభాగం అధికారి ఒకరు చెప్పారు.

## హెచ్ఎండీఏకు నిబంధనలు వర్తించవా



**హైదరాబాద్ :** చెరువుల పరిరక్షణకు తామే బ్రాండ్ అంబాసిడర్లమంటూ బఫర్ జోన్, అక్రమ కట్టడాల పేరిట నిర్మాణాలను కూల్చివేస్తున్న హైడ్రా, రాష్ట్ర సర్కార్ తన ఖజానా నింపుకొనేందుకు ఏకంగా మూసీకి గురి పెట్టింది. రూల్స్ సమాన్యులకే తప్ప తమకు వర్తించవన్న చందంగా హెచ్ఎండీఏ విభాగం ద్వారా మూసీ బఫర్ జోన్‌లో వందల ఎకరాల్లో ఓ భారీ వెంచర్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. తన వద్ద భూములు లేకున్నా.. రైతుల నుంచి పెద్ద ఎత్తున భూములను సమీకరించి మూసీ బఫర్ జోన్ పరిధిలోనే వెంచర్ డెవలప్ చేసేందుకు హెచ్ఎండీఏ కసరత్తు చేస్తోంది. సామన్యులకు ఒక రూల్.. ప్రభుత్వానికి ఒక రూల్ అన్నచందంగా మూసీ బఫర్‌జోన్‌లో హెచ్ఎండీఏ ఏర్పాటు చేయనున్న వెంచర్‌కు సంబంధించి 'నమస్తే తెలంగాణ' స్పెషల్ స్టోరీ మీకోసం. .కాంగ్రెస్ పాలనలో చట్టాలన్నీ సామాన్యులకే తప్ప%ొూ% పెద్దలు, ప్రభుత్వాలకు ఏమాత్రం వర్తించవు. అధికారం చేతిలో ఉందనే భావనతో%ొూ% చెరువుల ఆక్రమణల పేరిట సామాన్యులను మూడు చెరువుల నీళ్లు తాపిస్తున్న సర్కార్ తనవరకు వచ్చేసరికి రూల్స్ మాకు వర్తించవు అనేవిధానాన్ని అవలంభిస్తోంది. మూసీకి 200 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదనే పేరిట ఆంక్షలు విధించిన కాంగ్రెస్ సర్కార్%ొూ% తాను రూపొందించిన నియమాలనే కాలరాస్తూ మూసీ వెంబడి భారీ వెంచర్లు నిర్మించేందుకు సిద్ధం అవుతోంది. ఆదాయం కోసం ఏకంగా మూసీ పరీవాహక ప్రాంతానికి 100 మీటర్ల దూరంలోనే భారీ వెంచర్‌ను తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.జలవనరులకు 200 మీటర్ల దూరంలో ఉండే ప్రాంతాన్ని బఫర్ జోన్‌గా నిర్ధారిస్తూ ఆరు నెలల కిందట ఎల్ఆర్ఎస్ విషయంలో ఆంక్షలు పెట్టింది. దీని కోసం ప్రత్యేక జీవోను జారీ చేస్తూ నిబంధనలు తీసుకువచ్చింది. కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను పాతరేసినట్లుగా హెచ్ఎండీఏ ఏకంగా మూసీకి 100 మీటర్ల దూరంలోనే వందల ఎకరాల భూములను సమీకరించి వెంచర్ డెవలప్ చేస్తోంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండల పరిధిలోని ప్రతాపసింగారం గ్రామంలో 130 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్ నిర్మించేందుకు సిద్ధమైంది.వంద మీటర్ల దూరంలోనే వెంచర్ నిర్మించనుంది. దీనికి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ నుంచి క్లియరెన్స్ కోసం ఏకంగా హెచ్ఎండీఏ కమిషనర్ జూన్ 13న %ాతీ.అశీ.518/ూూ/ఎవీణూ/2022/ూ ఙఫవ%/13.06.25 పేరిట లేఖ రాసింది. మూసీ పరీవాహక ప్రాంతంలో లే అవుట్‌కు అనుమతించాలని, బఫర్ జోన్ విషయంలో ఎక్కడా లేని నిబంధనలు తీసుకువచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పుడు%ొూ% భారీ వెంచర్ నిర్మించేందుకు సిద్ధమవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.పేదలకు ఓ రూల్, పెద్దలకు మరో రూల్..అయినోళ్లకు ఆకుల్లో%ొూ% కానోళ్లకు కంచంలో వేసినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం.. చట్టాలు, నిబంధనలను కాలరాయడం ఇదేమి కొత్తేమి కాదు. గతంలోనూ దుర్గం చెరువు సమీపంలో ఉన్న నిర్మాణాలన్నింటికి ఆక్రమణల పేరిట మార్కింగ్ చేసిన హైడ్రా%ొూ% ఇప్పటివరకు ఆ ఇండ్ల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. పేదోడు ఇంట్లో ఉన్న సామాన్లు సర్దుకునే సమయం కూడా ఇవ్వకుండా%ొూ% బుల్డోజర్లను తీసుకెళ్లిన సర్కార్%ొూ% అదే పెద్దల విషయంలో కోర్టు స్టేలు తీసుకునేంత సమయాన్నిచ్చి వారి నిర్మాణాలకు పహారా కాసింది. ఇక చెరువుల ఆక్రమణలను వ్యతిరేకిస్తూ, హైడ్రా కూల్చివేతలను సమర్థిస్తూ%ొూ% డిప్యూటీ సీఎం మల్లు భట్టి ఏకంగా బడా రియల్ ఎస్టేట్ సంస్థలను టార్గెట్ చేశారు.నగరంలోని 15 ప్రధాన చెరువు భూముల్లో బడా రియల్ ఎస్టేట్ సంస్థలు నిర్మాణాలు చేశాయని కుండ బద్దలు కొట్టారు. ఇలా నగరంలో చెరువుల ఆక్రమణల పేరిట ఎన్నో సార్లను నిబంధనలు అతిక్రమించింది. పేదలను కొట్టి.. పెద్దలకు కొమ్ము కాస్తున్న రేవంత్ సర్కారు పనితీరుకు హెచ్ఎండీఏ కమిషనర్ తాజాగా రాసిన లేఖనే నిదర్శనంగా నిలుస్తోందని పలువురు పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు. చెరువుల సంరక్షణ పేరిట పేదల ఇండ్లను కూలగొడుతూనే.. మరోవైపు వందల ఎకరాల విస్తీర్ణంలో భారీ వెంచర్లు చేసేలా నిబంధనలను అతిక్రమించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## ఏజెన్సీ గిరి గ్రామాల్లో వన దేవత పూజలు ప్రారంభం



**ఇంద్రవెల్లి :** ఏజెన్సీలో ప్రతీయేటా ఆదివాసీ గిరిజనులు భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగల్లో జూన్ మాసంలోని(ఆశాడ మాసం)లో నిర్వహించే వన దేవత ప్రత్యేక పూజలతోపాటు అకాడీ పండుగ ప్రత్యేకమైనవి పూజలు ప్రారంభమయ్యాయి. ఈ పూజలు చేస్తేనే తమ దేవత పాడిపంటలకు రక్షణ కల్పిస్తుందని గిరిజనుల నమ్మకం. మండలంలోని పోల్లుగూడ, వాల్గొండా గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజ నుల ఆధ్వర్యంలో వనంలో వన దేవత (అకాడీ) ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం సంప్రదాయ ప్రకారం చిన్న పెద్ద తేడలు లేకుండా మొక్కుకున్నారు.వారి సంప్రదాయ బద్ధంగా వనదేవత మందు వ్యవసాయ పనిముట్లు, అడవి బర్రెల కొమ్ములు పెట్టి వాటికి అకాడి పూజలు నిర్వహించి నైవేధ్యం సమర్పించి మొక్కుకున్నారు. ముందుగా గ్రామ పొలిమేరలో పోచమ్మ తల్లి వద్ద పూజలు చేసి మొక్కు చెల్లించుకున్నారు. పంటలు బాగా పండాలని అడవి జంతువుల నుంచి పశువులకు రక్షణ కల్పించాలని వనదేవత మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసి గ్రామంలోని పశువులను అడవి ప్రాంతంలోని వనదేవతకు ప్రదర్శనలు చేయించారు. గ్రామాల్లో చేను కలుపు పనులు. దండారీ ఉత్సవాల నృత్యాలకు శ్రీకారం చుడుతున్నట్లు గిరిజన పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

## మరి ఇంత చిల్లర పాలనా..? రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం




**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో దళితుల పట్ల చూపిస్తున్న వివక్షపై ఆర్ఎస్పీ మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా, వేణు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్‌ను ఆపేసిన ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారుఅంటే మీ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌లో వాట్సాప్‌లో బీఆర్ఎస్ స్టాటస్ పెట్టుకుంటే, ఎస్సీలైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనవసరం లేదని షరతులు విధించి ప్రోగ్రాం తయారు చేసింద్రన్న మాట! మరీ ఇంత చిల్లర పాలనా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.అసలేం జరిగిందంటే..?తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీతోపాటు కేసీఆర్ ఫొటో వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకు బుధవారం మంత్రి వివేక్ నిర్వహించే కార్యక్రమంలో తనకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్‌ను ఆపేసినట్టు మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా %-% వేణు దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఉదయం పోలంపల్లిలోని తమ గుడిసె ముందు మాట్లాడారు. ఎస్సీ మాదిగ అయినందునే వివక్ష చూపి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ ఇవ్వలేదని ఆరోపించారు.ఈ విషయమై ఎంపీడీఎ కార్యాలయానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి సృజనను కలిస్తే.. మంత్రి పీఏ ప్రొసీడింగ్ ఆపేయమని చెప్పారని, బీఆర్ఎస్ స్టేటస్‌లు ఎందుకు పెడుతున్నారని పంచాయతీ కార్యదర్శి పేర్కొనడంతో వారు కంగుతిన్నారు. వాట్సాప్ స్టేటస్ పెట్టడం వల్లే మంత్రి పీఏకు ఫిర్యాదు వెళ్లిందని, అందుకే ప్రొసీడింగ్ ఇవ్వడం లేదని ఆమె తెలిపినట్టు వారు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం అర్హులందరికీ ఇందిరమ్మ ఇవ్వాలని చెప్తున్నారని, ప్రజాపాలన అంటే ఇదేనా? అని వారు ప్రశ్నించారు. ప్రొసీడింగ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తాడపత్రి పట్టణ సీపీఐ మూడో మహాసభలు విజయవంతం ధన్యవాదాలు తెలిపిన చిరంజీవి యాదవ్




**అనంతపురం** :తాడపత్రి పట్టణ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ మూడో మహాసభ ఘనంగా 22వ తేదీ ఆదివారం నాడు జరుపుకోవడం జరిగినదని ఈ మహాసభల్లో రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ కే.రామకృష్ణ మాజీ ఎమ్మెల్యే జిల్లా కార్యదర్శి జాఫర్ సహాయ కార్యదర్శులు పి.నారాయణ స్వామిమల్లికార్జున జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే.రాజారెడ్డి మళ్ళీ నన్ను మూడోసారి పట్టణ కార్యదర్శిగా ఎంన్నుకు నందుకు వారికి ఉద్యమ నమస్కారాలు తెలుపుతున్న. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, తాడపత్రి ప్రాంతంలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ సీపీఐ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని మహాసభల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

## అల్లూరి: రక్తహీనత నివారణకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు




**అల్లూరు జిల్లా :** అడ్డతీగల మండలంలోని దాకోడు అంగన్వాడీ కేంద్రం లో ఆశా కార్యకర్త ఒకటి నుండి పది సంవత్సరాలు గల పిల్లలకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు అందించారు. రక్తహీనత నివారణకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు మింగించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. రక్తహీనత లేని సమాజం కోసం పోషకాహారంతో పాటు అదనంగా ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు అందించాలని చిన్నారులు తల్లిదండ్రులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

## అల్లూరి: మలేరియా,డెంగ్యూ పరీక్షలు చేయండి!



**అల్లూరు జిల్లా :** అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఐటిడిఏ పిఓ సింహాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మలేరియా డెంగ్యూ ఎక్కువగా పరీక్షలు చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిరోజు ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సహాయం అందజేయాలని ఆదేశించారు. అనంతరం వేటమామిడి ఏకలవ్య పాఠశాలను పరిశీలించారు.

## బి ఎస్ పి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోపుదుర్తి అంకెకుల్లాయప్ప



**అనంతపురం :**
బహుజన సమాజ్ పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మరి ఎంతో నమ్మకంతో తనను నియమించడం జరిగిందని తోపుదుర్తి అం కె కుళ్లాయప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశా రూ నా మీద ఎంతో నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనకు బాధ్యతలను కల్పించిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు యువ నాయకులు రాయలసీమ టైగర్ బందెల గౌతం కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు మరియు నాకు ఇచ్చిన ఈ బాధ్యత ను తూచ తప్పకుండా పాటిస్తూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి జిల్లా నాయకుల తో కలసి వారి సలహాలు సూచనల మేరకు అందరిని కలుపుకుని సోదరి భావంతో పార్టీ అభివృద్ధికి నిరంతరం నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలుపుతూ మరి ముఖ్యంగా తన నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర కార్యదర్శులు రాయలసీమ జోనల్ ఇన్చార్జులు గద్దల నాగభూషణంకు చిందనూరు నాగరాజు కు జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు జిల్లా కమిటీ సభ్యులకు మరియు పార్టీ నాయకులకు మహిళ నాయకురాళ్లకు సీనియర్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ




**యాడికి.27:**యాడికి మండల కేంద్రంలో వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డి గారి ఆదేశాలతో యాడికి టి.డి.పి.మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎం.డి.యు. వాహనాలను రద్దుచేసి ఇంటి వద్దనే, వికలాంగులకు, వృద్ధులకు రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పంపిణీ చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో డీలర్స్ నరసింహా చౌదరి, తాంద్ర విక్రమ్, నీలకంఠ, ఆదినారాయణ, వెంకటేష్,బాలు,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ కాదు రాజ్యాంగమే సుప్రీం! జై భీమ్ రావ్ పార్టీ




**అనంతపురం :** జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్ విలేకరుల సమా వేశంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్ మాట్లాడుతూ. పార్లమెంట్ సుప్రీం అని చాలామంది చెప్తూ ఉంటారు. నమ్ముతుంటారు. కూడా నా వరకు మాత్రం రాజ్యాంగమే సుప్రీం ప్రజాస్వామ్యానికి చెందిన మూడు భాగాలు రాజ్యాంగం కిందనే పనిచేస్తాయి ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని సవరించే హక్కు పార్లమెంటు కు ఉంది. కానీ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు మాత్రం పార్లమెంటుకు లేదు. అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ రామప్ప నాయక్ పేర్కొన్నారు

# అనుకోని నష్టాల నివారణకు భద్రత గొడుగు భీమా

### (28 జూన్ "జాతీయ భీమా అవగాహన దినం" సందర్భంగా)

ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియదు. వ్యాధులు వెంటాడవచ్చు, ప్రమాదాలు జరగవచ్చు, ప్రాణాలు సహితం పోవచ్చు. నేడు ఆకస్మికంగా జరిగిన అనర్థానికి మనతో పాటు మన కుటుంబ సభ్యులు బజారున పడే అవకాశాలు ఉండవచ్చు. అనారోగ్యాలు, మరణాలు, ప్రమాద నష్టాలు, విపత్తులు జరిగినపుడు మనకు, మన కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత ఇవ్వడానికి జీవిత భీమా కంపెనీలు వెసులుబాటు కల్పించడం జరుగుతున్నది. మన ఇంటిని, ప్రధాన వస్తువులను కూడా భీమా చేయించుకునే సదుపాయాలు ఉన్నాయి. రేపటి సురక్ష కోసం నేడు మనం తీసుకునే మంచి నిర్ణయమే జీవిత భీమా. మన ఆదాయం, ఆరోగ్యం, ఆస్తి, ఆర్థికం లాంటి వాటికి నష్టం జరిగినపుడు భీమా మాత్రమే మనకు తక్షణ రక్షణ గొడుగుగా నిలుస్తుంది. అనర్థాలు చెప్పి రావు కాబట్టి అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలు, అకాల మరణాలు, అనారోగ్యాలు, ప్రకృతి విపత్తులు, ఆస్తి నష్టాలు జరిగినపుడు మనకు భద్రతను ఇవ్వడానికి జీవిత భీమా పాలసీలు ఉపయోగపడతాయి.

**జాతీయ భీమా అవగాహన దినం:**
మనకు, మనం అమితంగా ప్రేమించే కుటుంబ సభ్యులకు కొండంత ఆర్థిక అండగా నిలిచే భీమా పాలసీల ప్రాధాన్యాన్ని వివరించడానికి ప్రపంచ దేశాలు ప్రతి ఏట 28 జూన్‌న "జాతీయ భీమా అవగాహన దినం (నేషనల్ ఇన్సురెన్స్ అవేర్‌నెస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. అనుకోని విధ్వంసం జరిగినపుడు ఆదుకునే ఆపన్నహస్తమే భీమా పాలసీ. ప్రతి ఒక్కరు తమకు అనువైన భీమా పాలసీలను తీసుకొని తమ భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవాలి. జీవితాలు, వాహనాలు, గృహాలు, ఆరోగ్యాలు, వరదలు, ఆస్తులు, ప్రధాన వస్తువులను భీమా చేయించుకునే వెసులుబాటు కల్పించబడింది.

**భారత్‌లో జీవిత/జనరల్ భీమా కంపెనీలు:**
భారతదేశవ్యాప్తంగా 24 జీవిత భీమా కంపెనీలు ఉండగా, అందులో "లైఫ్ ఇన్సురెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి)" మాత్రమే ఏకైక ప్రభుత్వరంగ సంస్థగా పేరుగాంచగా, మిగిలిన 23 కంపెనీలు ప్రైవేట్ యాజమాన్యాలతో నడుస్తున్నాయి. 2025 వివరాల ప్రకారం జీవిత భీమాతో పాటు జనరల్ భీమా కంపెనీలు కలుపుకొని మొత్తం 57 వరకు ఉన్నాయి. వీటిలో 24 జీవిత భీమా కంపెనీలు, 33 జనరల్ భీమా కంపెనీలు ఉన్నాయి.భారత్‌లో ఎల్ఐసి కంపెనీ అగ్రగామి గా అత్యధిక పాలసీలను కలిగి ఉండగా, తర్వాత స్థానాల్లో బజాజ్, ఎస్‌బిఐ లైఫ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఐసిఐసిఐ లోంబార్డ్ లైఫ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్, జనరల్ ఇన్సురెన్స్ లాంటి కంపెనీలు మార్కెట్‌లో ముందు వరుసలో ఉన్నాయి. భీమా రంగంలో ఎల్ఐసి మార్కెట్ షేర్ తొలి ఏడాది ప్రిమియమ్ ఆదాయం ఆధారంగా 57 శాతం దక్కించుకొని ఇతర కంపెనీలకు అందనంత దూరంలో నిలుస్తూ తన సత్తాను చాటుకుంటున్నది. నష్టం జరిగిన తర్వాత దుఃఖించడం కన్న సకాలంలో మనకు నచ్చిన భీమా పాలసీలను తీసుకోవడం ఉత్తమ పౌరుల లక్షణ మని తెలుసుకోవాలి.ఆకస్మిక విపత్తులు,ప్రమాదాలు, ప్రాణాపాయాలకు తక్షణ రక్షణ గొడుగులుగా భీమా పాలసీలు ఆర్థిక భద్రతను కల్పిస్తాయి. నేడే మనం జీవిత భీమా చేసుకుందాం.

డా: మధుసూదన్ రెడ్డి బుర్ర

## పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలని సిపిఎం డిమాండ్

**అనంతపురం** :పెద్దపప్పూరు మండల వ్యాప్తంగాఉపాధిహామీ పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని స్లిప్పులు ఇవ్వాలని ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో పెద్దపప్పూరు సిపిఎం మండల కార్యదర్శి కుల్లాయప్ప మాట్లాడుతూ పెద్దపప్పూరు మండల వ్యాప్తంగా ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కార్మికులకు గ్రామీణ ప్రాంత పేదలకు ఒక వరం లాంటిదని అలాంటి చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చట్టాన్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు అందులో భాగంగానే అనేక మార్పులను తీసుకొని వచ్చి నెలలు తరబడి చేసిన పనులకు బిల్లులు చెల్లిం చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు ఇప్పటికే పెద్ద పప్పూరు మండలంలో గత నాలుగు నెలల నుండి చేసినటువంటి పనులకు 7,8 వారాల బిల్లులు చెల్లించలేదన్నారు చట్టం ప్రకారం చేసిన పనులకు 14 రోజులలోపు బిల్లులు చెల్లించాల న్నారు పనుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని శ్రామికులకు పని ముట్లు ఇవ్వాలని స్లిప్పులు ఇవ్వాలని ఉపాధిహామీ మేట్లకు పారి తోషికం చెల్లించాలని జాబ్ కార్డు కు 200 రోజులు పనులు కల్పించి రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలకు అదనంగా వంద రోజు లు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు పెద్ద పప్పూరు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో 270 రూపాయలకు మించి కూలి రావడం లేదని కూలీలు ఆవేదన చెందాతున్నారని చట్టం ప్రకారం ప్రస్తుతం 307 రూపాయలు కూలి రావాలని డిమాండ్ చేశారు పెద్దపప్పూరు సిపిఎం మండల కార్యదర్శి అమ్మ లదిన్నె




## చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ.. రోడ్డెక్కిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు..!

**కూటమి ప్రభుత్వంపై నల్ల జెండాలతో నిరసనలి**
**రెడ్‌బుక్ రాజ్యాంగం వద్దు అంటూ నినాదాలు**
**ప్రజాస్వామ్యంను కాపాడాలని వేడుకోలు**
**భారీగా తరలి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు**

**రామపురం:**చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ.. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు రోడ్డెక్కారు.. చెవిరెడ్డి కుటుంబంపై రాజకీయ కక్షలు తగదు అంటూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నల్ల జెండాలు చేతబట్టుకుని నిరసన తెలిపారు.. అంబేద్కర్ రాజ్యాంగం ముద్దు.. రెడ్ బుక్ రాజ్యాంగం వద్దు అని పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు.. అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజాస్వామ్య పరిరక్షకులు అందరూ ఏకమై ఏపీలో కనమరుగవుతున్న అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణకు పోరాటం చేయాలని వేడుకున్నారు. రామచంద్రా పురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. పచ్చికాపల్లం, తిరుపతి మార్గంలోని రామచంద్రాపురం కూడలిలో కొంత సేపు నిరసన వ్యక్తం చేసిన వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేస్తున్న కక్షసాధింపు చర్యలను ఎండగట్టారు.



చంద్రబాబు పరిపాలన దృతరాష్ట్రుని పాలనా వుందంటూ ఎద్దేవా చేశారు.బాబుపాలనలో ప్రశ్నించే గొంతుకలను నులిమేస్తున్నారని, ప్రజాస్వామ్యం కనుమరుగవుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం చూపుతూ ప్రతిపక్షపార్టీ నేతలపై కక్షలు సాధిస్తున్నారన్నారు. రాజకీయ కక్షలతో రక్తపాతం సృష్టిస్తూ పోలీసులచేత అక్రమ కేసులు పెట్టించి వేదింపులకు గురిచేస్తున్నారన్నారు. అలాంటి చర్యలు భవిష్యత్తు తరాలకు మంచిది కాదని హెచ్చరించారు.

**చెవిరెడ్డి కుటుంబం వెంటే మేమంతా..**
కష్టమంటే అరక్షణం ఆలస్యం చేయకుండా పరుగెత్తుకుని వచ్చే చెవిరెడ్డికి కష్టం వచ్చింది.. ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేసుకున్న కూటమి ప్రభుత్వంపై పోరాటానికి మేము అంతా సిద్ధంగానే వున్నాం. చెవిరెడ్డి కుటుంబానికి అండగా నిలబడటమే కాదు కూటమి ప్రభుత్వ కుట్రలను భగ్నం చేయడానికి చేయి, చేయి కలిపి ముందుకు వస్తున్నామని పార్టీ నేతలు, కార్యకర్తలు స్పష్టం చేశారు. భగవంతుని సేవలో నిత్యం తరించే చెవిరెడ్డిపై అక్రమ కేసులు పెట్టిన పోలీసులకు తగిన రీతిలో ఆ దేవుడు శిక్ష విధిస్తారని, ప్రజాస్వామ్య బద్ధంగా తాము పోరాటాలు చేస్తుంటామన్నారు. చెవిరెడ్డి బయటకు వచ్చేంత వరకు తమ పోరాటాలు ఆపేది లేదని స్పష్టం చేశారు.చెవిరెడ్డి కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం పెడుతున్న బాధలను, అక్రమ అరెస్టులను చంద్రగిరి ప్రజలు గమనిస్తున్నారని, వారికి సమయం వచ్చినపుడు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల, చంద్రగిరి,చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం,తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు.

# ఉరవకొండ గవర్నమెంట్ హాస్పిటల్ నందు డాక్టర్లు నర్సులు పేషంట్లపై నిర్లక్ష్య వైఖరి

**అనంతపురం** :అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషంట్ల పట్ల డాక్టర్లు మరియు నెలలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చాలా సీరియస్ గా ఉన్న పేషెంట్లు కూడా డాక్టర్లు నర్సుల దగ్గరకు వచ్చి ఇంజక్షన్లు మందులు వేయించుకోవాలని లేదంటే మీ చావు మీరు చావండని హాస్పిటల్ లో ఉన్న పేషెంట్లు వారి బంధువులు ఆవేదన చెందుతున్నారు నడవలేని స్థితిలో ఉన్న పేషెంట్ ను కూడా మీరే ఎత్తుకొని నా దగ్గరకు రండి అని నర్సులు అంటున్నారని డాక్టర్ను సంప్రదిస్తే మీకు రోగం నయం కావాలంటే మీరే నర్సులు దగ్గరికి పోవాలని డాక్టర్ కూడా అవహేళనగా చాలా నిర్లక్ష్యంగా దౌర్జన్యంగా మాట్లాడుతున్నారని పేషెంట్లు వారి బంధువులు అంటున్నారు అడ్మిట్ లో ఉన్న పేషెంట్స్ దాదాపుగా 65 సంవత్సరాలు పైబడిన వారు వృద్ధులు పైన అడ్మిట్ లో ఉంటే ఇంజక్షన్ వేయాలి మేము పైకి రాము మీరే కిందికి రండి అని అక్కడ ఉన్న డాక్టర్స్ నర్సులు చెప్పారని పేషెంట్స్ నడవలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ ఆయాస పడుతూ కిందకు వచ్చి ఇంజక్షన్స్ వేపించుకున్న దృశ్యంఈ కార్యక్రమంలో ఆలిండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక కార్యదర్శి జంగం కుమార్ స్వామి, టిడిపి కార్యకర్త సాకే సురేంద్ర ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి మీనుగా రామాంజనేయులు ఎం వి ఎం ఎస్ మీనుగా ధనుంజయ డాక్టర్‌తో మాట్లాడితే డాక్టర్ కూడా నిర్లక్ష్యం గా వ్యవహరించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక కార్యదర్శి జంగం కుమార్ ఇంత నిర్లక్ష్యంగా పేషంట్లను పశువుల కన్నా హీనంగా చూస్తున్నారని ఆవేదన చెందారు పేషంట్లపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా ఉరవకొండ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్లు నర్సులపై




కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే గవర్నమెంట్ హాస్పిటల్ ముట్టడిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారుం

# గూగూడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికారులు

**అనంతపురం** :నార్పల మండల పరిధిలోనీ గూగూడు గ్రామంలో శుక్రవారం నుండి ప్రారంభమయ్య గుగుడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులను శుక్రవారం ఎంపీడీవో మమత దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జనార్ధన్ పలు శాఖల అధికారులు గూగూడు లో జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాటు పనులను పరిశీలించారు ఎంపీడీవో మమతా దేవి మాట్లాడుతూ గూగుడు గ్రామంలో స్థానిక కల్యాణ కట్ట నుండి వంక వరకు జడ్పీ నిధుల తో మురుగు కాలువ నిర్మాణం జరుగుతోంది అని, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నిధులతో సురక్షిత త్రాగునీటి ప్లాంట్ నిర్మాణం జరుగుతోందని జడ్పీ నిధులతో రెండు బోర్లు వేయడం జరిగిందని వాటికి మోటార్లను ఏర్పాటు చేసి పైప్ లైన్ పనులు కూడా చేస్తున్నారని ఉపాధి హామీ పనులతో పలు అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందనీ మండల పరిషత్ నిధులతో ఐదు చేతిపంపులకు మెటీరియల్ తెప్పించి వాటిని మరమ్మతులు చేసి వినియోగంలోకి



తీసుకురావడం జరిగిందని మండల పరిషత్ నిధులతో గూగూడు గ్రామంలో గ్రీన్ షెడ్ నెట్టు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో మమత దేవి తెలిపారు. గూగూడు లో ఇంకా ఏమైనా అధికారులు గుర్తించని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని బ్రహ్మోత్సవాలు ముగిసేవరకు అన్ని శాఖల



అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు.అదేవిధంగా ఎస్ఐ సాగర్ సీసీ కెమెరాల ఏర్పాటు ట్రాఫిక్ నియంత్రణ పార్కింగ్ స్థలాలు తదితర వాటిని పరిశీలించారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ రమణకుమారి శివయ్య కార్యదర్శులు శ్రీనివాసులు కీర్తన గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గురుకుల కళాశాల విద్యార్థి మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలి

## ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్య దర్శి కోట నందరావు

**మంచిర్యాల్: జూన్ 27,**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల వసతి గృహంలో బీజెడ్సీ సెంకండ్ ఇయర్ చదువుతోన్న కుమ్మరి స్వప్న (19) అనే విద్యార్థిని మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో వసతి గృహం భవనంపై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం నాడు మరణించిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ పక్షాణ డిమాండ్ చేస్తున్నాము.మంచిర్యాల గురుకుల డిగ్రీ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంతోనే విద్యార్థుల మరణాలు సంభవిస్తున్నాయి.గత ఎప్రిల్ నెలలో కూడా ఇదే కళాశాలలో ఒక విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడింది.రెండు నెలలు గడవకముందే మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడటం చూస్తుంటే యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టం అవుతోంది.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన



గురుకులాలు అద్దె బిల్డింగులలో కొనసాగుతుండగా వాటిలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదు.సరైన పౌష్టికాహారం,మంచినీరు,వైద్య సదుపాయాలు అందించడం లేదు.సైకాలజిస్టులు అందుబాటులో లేరు.విద్యార్థులు సమస్యలతో కుంగుబాటుకు గురౌతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలకు పక్కా బిల్డింగులు నిర్మించడంతో పాటు మౌలిక సదుపాయాలు మెరుగు పర్చాలి.విద్యార్థిని కుమ్మరి లక్ష్మీ మృతిపై ఆమె కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక దర్యాప్తు జరపి కుటుంబానికి న్యాయం చేయాలి.విద్యార్థి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవడంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం మంజూరు చేయాలని ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ డిమాండ్ చేస్తోంది.రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలలో,సంక్షేమ హాస్టళ్లలో ఆత్మహత్యల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జగన్నాథ రథోత్సవాన్ని ప్రారంభించిన మంత్రి అచ్చం నాయుడు, ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతిపురం మన్యం జిల్లా: జూన్ 27**
పార్వతిపురం పట్టణంలో జగన్నాథ రథోత్సవం శుక్రవారం అంగరంగ వైభవ ంగా జరిగింది. వందలాది మంది భక్తులు స్వామివారి రథయాత్రలో పాల్గొని జయహో జగన్నాథ్ అని నినాదించారు. ముందుగా జిల్లా ఇంచార్జ్ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు, ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర జగన్నాథ రథోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ జగన్నాథ స్వామి ఆశీస్సులు పార్వతిపురం నియోజకవర్గం ప్రజలందరి పైన ఉండాలని ఈ ప్రాంతమంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని స్వామిని ప్రార్థించినట్టు వెల్లడించారు.

# జిన్నాయి చింతలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**జూన్ 27 గుర్రంపోడు మండలం:**
గుర్రంపోడు మండలం జిన్నాయచింత గ్రామంలో మాజీ జడ్పిటిసి గాలి రవికుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వీటీ,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు భూతం తిరుపతి, పిఏసిఎస్ డైరెక్టర్ అర్జున్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కట్టేబోయిన వెంకటయ్య, యసాల సుజాత మాజి ఉప సర్పచ్ పొనిగోటి నర్సింహ రావు,సుందర్ రావు మాజి వార్డు సభ్యులు వడ్లమాల చిన్న యాదయ్య, వడ్లమాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జ్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**చెన్నారావుపేట-రంగాపురం మార్గ మద్యంలోని పాకాల వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**చెన్నారావుపేట: 27 జూన్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మం డలం మరియు కానాపురం మండలంలోని రంగాపురం గ్రామాల మార్గ మధ్య పాకాల వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం పనులకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.18.40 లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.నర్సంపేట నియోజకవర్గం మొగ్దంపురం నుండి గూడూరు వరకు 18 చెక్ డ్యాములు, 18 బ్రిడ్జీలు హైడ్రాలిక్ సిస్టంతో నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, సిద్దన రమేష్, తప్పేట రమేష్, నన్నే బోయిన రమేష్ యాదవ్, మజ్జిగ రాంబాబు, చెవ్వ వెంకటేశ్వర్లు, మంద యాకయ్య గౌడ్, ఆవుల రాములు, మాజీ ఎంపీటీసీ ఈరియ నాయక్, ధన్సింగ్, కత్తి కిరణ్,కుండే కుమారస్వామి, బండి హరీష్, మాధవరెడ్డి, జోరు వీరయ్య, మెంతుల రమేష్, లక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా భూమి పూజ కార్యక్రమం



**చెన్నారావుపేట: 27 జూన్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మాజీ ఉప సర్పంచ్ మండల నరసింహారాములు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలు అందుకున్న లబ్ధిదారులందరూ వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించాలని మాజీ ఎంపిటిసి ఆవుల రాములు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పునూతల లింగమూర్తి చారి, సాంబరాజు, సారంగం, శివ, రమేష్, శివకృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ టైర్ లో చీర పడి మహిళ మృతి



**కల్వకుర్తి:జూన్ 27,** చీర బైక్ టైర్ లో పడి మహిళ మృతి చెందిన ఘటన గురువారం కల్వకుర్తి సమీపంలో రైస్ మిల్లు వద్ద చోటుచేసుకుంది.పూర్తి వివరాల ప్రకారం కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని బాల్ రామ్ నగర్ కాలనీకి చెందిన బండపల్లి రవి,శృతి దంపతులు నివాసం ఉంటున్నారు. రవి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.గురువారం రోజు కొల్లాపూర్ పట్టణంలో బంధువుల ఇంట్లో దినాల కార్యక్రమానికి హాజరై, తిరిగి సాయంత్రం బైక్ పై ఇంటికి వస్తుండగా కల్వకుర్తి సమీపంలో రైస్ మిల్లు వద్ద శృతి (22) చీర టైర్ లో పడి క్రింద పడింది. ఆమెతో పాటు పిల్లలు క్రింద పడిపోయారు.దీంతో ఆమె తలకు బలమైన గాయం కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలుపడంతో హైద్రాబాద్ లోని బీఎన్ రెడ్డి దగ్గర ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు రెండు సార్లు పిడ్స్ కూడా వచ్చాయి అని వైద్యులు తెలిపారు. దీంతో ఆమె పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఒక బాబు కు మాత్రం కాలు రాసుకున్నట్లు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మాధవ రెడ్డి తెలిపారు..

# ఫ్యాటీ లివర్ కు చెక్ పెట్టే ఆకుపచ్చని శాకాహార మంత్రం

ఫ్యాటీ లివర్ సమస్య ఇప్పుడు చాలామందిని ఇబ్బంది పెడుతున్నటువంటి సమస్య. అనారోగ్యకరమైన జీవన శైలి కారణంగా ఫ్యాటీ లివర్ ఏర్పడుతుంది. లివర్ లో కొవ్వు ఎక్కువగా ఉంటే ఫ్యాటీ లివర్ అంటారు. ఫ్యాటీ లివర్ అనేది ఒక జబ్బు. అయితే ఫ్యాటీ లివర్ సమస్యను పట్టించుకోకపోతే అది తీవ్రతరమై ప్రాణాల మీదకు తీసుకు రావచ్చు.ఫ్యాటీ లివర్ సమస్య కు చెక్ పెట్టే ఆహారం ఇదేఫ్యాటీ లివర్ సమస్యను వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకుని తగ్గించుకోవడం మాత్రమే కాకుండా, ఆహారంలో మార్పులు చేర్పులు చేయడం ద్వారా కూడా తగ్గించుకోవచ్చు.ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి అది తగ్గడానికి శాకాహార భోజనం బాగా ఉపయోగపడుతుంది. శాకాహారాన్ని తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్ సమస్య తగ్గుతుంది. కేవలం శాకాహార భోజనం మాత్రమే కాదు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటే, మంచి



ఆహారపు అలవాట్లను చేసుకుంటే ఫ్యాటీ లివర్ నుండి బయటప డవచ్చు. ఆకుకూరలు, కూరగాయల ు, ధాన్యాలు, పప్పులు, గింజలు ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు కొవ్వు మరియు చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తీసుకోకూడదు. శరీరానికి అవసరమైన మంచి కొవ్వులు శాకాహార భోజనంలో పుష్కలంగా లభిస్తాయి. కాబట్టి, శాకాహార భోజనం ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గిస్తుంది. బరువు ఎక్కువగా ఉన్న వారిలోనూ ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. కాబట్టి బరువు తగ్గడానికి ప్రయత్నం చేయాలి.క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కూడా ఫ్యాటీ లివర్ సమస్యను పరిష్కరిస్తుంది. ముఖ్యంగా బరువు ఎక్కువ ఉన్న వారిలో ఫ్యాటీ లివర్ సమస్య వచ్చి తీరుతుంది. శాకాహార ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల ఇది ఆహారంలో కొంత తిన్నప్పటికీ తృప్తిని కలిగించి బరువు తగ్గడానికి కావలసిన ప్రోత్సాహాన్ని ఇస్తుంది. బరువు తగ్గడం కాలేయం యొక్క పనితీరును మెరుగుపరుస్తుంది. కొవ్వు పేరుకుపోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.శాకాహార భోజనంలో ప్రోటీన్లు, ఐరన్ ను విటమిన్ బి12 వంటి పోషకాలు ఎక్కువగా తీసుకుంటే అది మీ కాలేయ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. గింజలు, బీన్స్, పెసలు, నట్స్, సీడ్స్ ఇలా మంచి సమతుల పోషకాహారం ఫ్యాటీ లివర్ సమస్యను పరిష్కరించడానికి మీకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

# హైబీపీ బాధితుల కోసం డైట్ ముప్పు తప్పించుకోవచ్చు

హైబీపీ అధిక రక్తపోటు. ఇప్పుడు ప్రతీ ఇంటా సాధారణంగా రక్తపోటు సమస్య ఎదుర్కొంటున్న వారు కనిపిస్తున్నారు. బీపీ పెరగటానికి అనేక కారణాలు ఉన్నాయి. శారీరక శ్రమ లేకపోవటం తో పాటుగా ఆహారంలో సమతుల్యత లేకపోవటం..కొలెస్ట్రాల్ అధికంగా ఉండటం.. ఒత్తిడి.. నిద్ర సరిగ్గా లేకపోవటం వంటి కారణాలు బీపీ పెరగటానికి దోహదం చేస్తాయి. అయితే హైబీపీ ఉన్నవారు డాక్టర్ ఇచ్చే మందులను వాడడంతోపాటు అనే ఒక రకం డైట్‌ను పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు.
రక్తపోటు తో బాధ పడుతున్న వారు అని పిలవబడే ఈ డ్యాష్ డైట్‌ను పాటిస్తే బీపీ నియంత్రణలో ఉండడంతోపాటు గుండె ఆరోగ్యంగా ఉంటుందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. డ్యాష్ డైట్‌లో భాగంగా పండ్లు, కూరగాయలను అధికంగా తినాల్సి ఉంటుంది. వీటిల్లో పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీ అదుపులో ఉండేలా చూస్తాయి. పాలకూర, కొత్తిమీర, పుదీనా, బ్రోకలీ, క్యారెట్లు, టొమాటోలు, చిలగడ దుంపలు, ఆలుగడ్డలు (పొట్టుతో), బీట్‌రూట్ వంటి కూరగాయలను రోజువారి ఆహారంలో



భాగం చేసుకోవాలి. అదే విధంగా బెర్రీలు, అవకాడోలు, డ్రై యాప్రికాట్స్, దానిమ్మ పండ్లు వంటి పండ్లను కూడా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా బీపీ నియంత్రణలో ఉంటుందని చెబుతున్నారు.ఇక, బీపీతో బాధపడుతున్న వారికి తృణ ధాన్యాలను రోజూ తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచటంతో పాటుగా జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. హోల్ వీట్ బ్రెడ్, బ్రౌన్ రైస్, ఓట్స్, కినోవా, హోల్ వీట్ పాస్తా, బార్లీ వంటి ఆహారాలను తీసుకోవటం ద్వారా బీపీ అదుపులో ఉంటుందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి అదే విధంగా శాచురేటెడ్ కొవ్వులు తక్కువగా ఉండే మాంసాహారం తీసుకోవాలి. సాల్మన్, మాకరెల్, ట్యూనా వంటి చేపల్లో ఈ పోషకాలు మనకు అధికంగా లభిస్తాయి. బీపీ అదుపులో ఉండడంతోపాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. చికెన్ తినాలనుకుంటే తప్పనిసరిగా స్కిన్‌ను తీసేసి తినాలి. అలాగే పప్పు దినుసులను ఆహారంలో భాగం చేసుకోవాలి. బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, అవిసె గింజలు, చియా విత్తనాలు,తినవచ్చు.

# విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి

**తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుని కలిసి వినతి పత్రం సమర్పించిన పిడిఎస్యు నాయకులు**



**ఆదిలాబాద్:జూన్ 27,**
ఆదిలాబాద్ జిల్లా మావల మండలంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సిడం సాయికుమార్,ప్రధాన కార్యదర్శి కొమర అశోక్ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని,అదే విధంగా విద్యా హక్కు చట్టాన్ని ప్రభుత్వం పగడ్బందీగా అమలు చేయాలనీ తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతి పత్రం సమర్పించిన పిడిఎస్యు నాయకులు సిడం సాయి కుమార్, కొమర అశోక్ అనంతరం వారు మాట్లాడుతూ.. అదిలాబాద్ జిల్లాలో ప్రైవేట్, కార్పొ రేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ, నిబంధనలను ఉల్లంఘిస్తు అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు. ఈ- టెక్నో, ఐఐటి,ఒలింపియాడ్ లాంటి తదితర పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని అన్నారు. టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, టై, షూ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు.కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు యశ్వంత్,ప్రసాద్ ,అశోక్, వేణు, గోపి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ వేదిక సమావేశం



**జోగులాంబ గద్వాల. అల్లంపూర్ జూన్ 27**
:వడ్డేపల్లి మండల మహిళ భవనంలో ఎం వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డేపల్లి,రాజోలి మండలాల బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల స్థాయి రివ్య సమా వేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వడ్డేపల్లి మండల ఎంఈఓ బి.నర్సింహ హాజరై 2మండలలో పాఠశాలల సమస్యలపై ప్రతి గ్రామంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు పనిచేయడం మంచి పరిణామం,పాఠశాలను నిత్యం పర్యవేక్షణ చేసి ఉపాధ్యాయులతో విద్య సామర్థ్యాలపై మాట్లాడాలని చెప్పారు.అనంతరం అలంపూర్ శాసనసభ్యులు విజయుడు సమావేశంకు హాజరై 2మండలాల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.జూనియర్ కళాశాల మంజూరు కొరకు 2మండలాల బాలల హక్కుల పరిరక్షణవేదిక కమిటి సబ్యులు అల్లంపూర్ శాసనసభ్యులు విజయుడుకు వినతిపత్రం అందచేశారు. ఈ వేదికలో ఎంవి ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ హానిమిరెడ్డి,సిఆర్పిఎఫ్ కన్వీనర్లు కాకే సుధాకర్,విక్రమ సింహరెడ్డి,ప్రబుదాసు,కొంకల గొల్ల సుధాకర్,కోయిలదిన్నే శేఖర్,గొంగళ్ల దేవేంద్ర,రెండు మండలాల సిఆర్పిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు



**జియ్యమ్మ వలస మండలం:జూన్ 27**
: పార్వతీపురం మన్యం జిల్లా, జియ్యమ్మ వలస మండలం, చినమేరంగి గ్రామంలో శుక్రవారం నాడు జరిగిన శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు పాల్గొన్నారు.చినమేరంగి గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి ఆలయం నుంచి బలబద్ర, సుభద్ర జగన్నాథ స్వామి విగ్రహాలను ఊరేగింపుగా మేళ తాళాలతో రథం పైకి తీసుకువచ్చారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు శత్రు చర్ల వంశీయులు మొదటి పూజ చేయడం ఆనవాయితీ. ఈ సందర్భంగా మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ప్రత్యేక పూజలు చేశారు. జులై ఒకటవ తేదీన హిరాపంచమి మహోత్సవం జరుగుతుందని, ఐదవ తేదీన మారు రథయాత్ర జరుగుతుందని ఆలయ ప్రధాన పూజారి గిరిధర్ పాత్రో తెలిపారు. శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# నడి కూడా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**గుర్రంపోడు: జూన్ 27,**
:గుర్రంపోడు మండలం నడికుడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మారేపల్లి ప్రభావతిబి సైదులు, దాసరి శంకరమ్మబిచంద్రమౌళి, కలకొండ విమలబియాదగిరి తోడేటీ రామలక్ష్మి ఇల్లు నిర్మాణకు ముగ్గు పోసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వడ్డగోని యాదగిరి గౌడ్ మరియు గ్రామ కార్యదర్శి శోభన్ బాబు ప్రారంభి ంచారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళు దశలవారీగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి అందుతాయని దీనిలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ కళ్యాణ్ చక్రవర్తి, నాయకులు కలకొండ రాములు, దాసరి నరేష్, కాకునూరి వెంకటేశ్వర్లు, కొండ నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ రథచక్రాలు తరలి వచ్చాయి సాలూరు లో రథయాత్ర ప్రారంభం అయ్యింది



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,జూన్ 27,**జగన్నాథ రథ చక్రాలు దర్శనం కలిగే శుభ తరుణం ఆసన్నమైంది. ఒడిశా తో పాటు దేశం లో వివిధ ప్రాంతాలలో ,ప్రపంచ వ్యాప్తం గా పలు చోట్ల 9 రోజుల పాటు అతి వేడుకగా పూరీ జగన్నాథ స్వామివారి రథయా త్ర జరుగుతుంది. వ ం డా లు ( వ్రా జా రి ) ఏ ం ా ్ర ట ు ్ల చేస్తున్నారు.సర్వం జగన్నాథ యయం అంటూ ఆ శ్రీ కృష్ణుడి లీలలు స్మరించుకుంటూ భక్తులు ఆనంద డోలికలలో తెలియాడుతున్నారు.సాలూరు శ్రీ జగన్నాథ స్వామి ఆలయం లో ఉదయం 6 గంటల నుండి పంచామృతాభిషేకాలు జరిగాయి.జూన్ 27 శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి బలభద్ర,సుభద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామి రథోత్సవం ప్రారంభం అయ్యింది.మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఇతర నేతలు పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులు రథోత్సవం లో పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మాదక ద్రవ్యలపై అవగాహనా సదస్సు నిర్వహించిన ఖమ్మం నగర మూడవ పట్టణ పోలీస్‌లు



**ఖమ్మం జూన్ 27 :**ఖమ్మం నగరం లోని న్యూ విక్టరీ పాఠశాల నందు మాదకద్రవ్యల నిర్మూలనకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించిన ఖమ్మం నగర మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పోలీస్ శాఖ.పాఠశాల స్థాయి నుండే చెడు అలవాట్లు,మత్తు పదార్థాల వినియోగం,వ్యాసనాలపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి వాటికీ దూరంగా ఉంటూ భవిష్యత్తు లో మంచి మనుషులు గా ఎదగాలని తల్లి -తండ్రులు, గురువుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని త్రి టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ వివరించారు.
మనిషి ఉన్నత విలువలు విద్యార్థి దశ నుండే ప్రారంభం ఔతుంది అలానే సమాజం లో కూడా ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులు గా ప్రతి విద్యార్థి ఎదిగి కుటుంబానికి,
సమాజానికి ఆదర్శం అవ్వా లని పాఠశాల కరెస్పాండంట్ మోహన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బోళ్ల రమేష్ రెడ్డి, త్రి టౌన్ ఎస్ ఐ కొండల్ రావు, ఏఎస్ఐ విరారెడ్డి, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా ఇన్చార్జిగా వస్కుల ప్రవీణ్ కుమార్



**కాజీపేట: జూన్ 27,**
బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట అధ్యక్షులు మంద ప్రభాకర్ ఈ రోజు హన్మకొండహరిత కాకతీయ హెూటల్ లో బీఎస్పీ నేతలు సమావేశం లో పాల్గొని బి.యస్.పి వరంగల్ ఇంచార్జ్ గా వస్కుల ప్రవీణ్ కుమార్ ని, నియమించారు. .ఈ సందర్భంగా వస్కుల ప్రవీణ్ కూమార్ మాట్లడుతూ, బహుజన ఉద్యమాన్ని మరింత నిబ్బద్దతో నిర్వహిస్తానని చెప్పరు..ఈ కార్యక్రామంలో, రాష్ట్ర నాయకులు ఉపేంద్ర సహు,శనిగరపు రాజు,జిల్లా నాయకులు ,తదితర బహుజన నాయకులు పాల్గొన్నారు,

## హుజూర్నగర్ సీఐ మరియు మఠంపల్లి పోలీసులను అభినందించిన ఎస్పీ



**హుజూర్నగర్ :జూన్ 27,**
జైలు శిక్ష అనుభవిస్తూ పెరోల్ పై వచ్చి ఆరు సంవత్సరాలుగా తప్పించుకుని పరారీలో తిరుగుతున్న ఖైదీని అరెస్టు చేసిన కేసులో హుజూర్నగర్ సిఐ చరమందరాజు ను, మఠంపల్లి పోలీసులను, జిల్లా ఐటి కోర్ సిబ్బందిని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐ.పీ.ఎస్ అభినందించారు. ఈ మేరకు ఐ.జి కార్యాలయం నుండి వచ్చిన మెరిటోరియస్ సర్వీస్ రివార్డును సీఐ చరమంద రాజు కు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమంగా విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బందికి అందెంచే రివార్డులలో అత్యుత్తమైనది మెరిటోరియస్ సర్వీస్ రివార్డ్. అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

**పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుంది**



**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్. 27**
:గ్రేటర్ వరంగల్ 15వ పరిధిలోని మొగిలిచర్ల రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.గ్రేటర్ వరంగల్ 15వ పరిధిలోని మొగిలిచర్ల రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధనాల మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని, పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, విద్యా, వైద్యం,సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే సీఎం రేవంత్ రెడ్డి, లక్ష్యం అన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో దోచుకుందని,మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,
బిఆర్ఎస్ నాయకులు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిగులు బడ్జెట్ తో ఉన్న ధనిక రాష్ట్రా న్ని లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.గురుకుల పాఠశాల విద్యార్థులకు 40 డైట్ చార్జెస్, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ,2 లక్షల లోపు రైతు రుణమాఫీ, తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తె లిపారులి.

## ఇందిరమ్మ ఇండ్లకు మంజూరైన నిరుపేదల ఇంటి స్థలాలకు భూమి పూజ కార్యక్రమానికి

**కాంగ్రెస్ పార్టీ నాయ కులతో కలిసి పాల్గొన్న హౌసింగ్ ఏఈ షైజుద్దున్**



**సిర్పూర్ టౌన్: జూన్ 27,**
: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) సిర్పూర్ టి మండలం లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ఇంటి స్థలాలకు హౌసింగ్ ఏఈ శైజుద్దీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు చౌదరి తిరుపతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సమీర్,లెండుగురె శంకర్,నాయకులు బుడే మోతి రామ్,రమేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ లు నీరు,మాజీసర్పంచులు గురుదాస్,రాందాస్,సత్తన్న లతో కలిసి మార్కెట్ కమి టీ చైర్మన్ సిద్దల దేవయ్య మాట్లాడుతూ! ఇండ్లు లేని నిరుపేదలు ఆత్మగౌరవంగా ఉండడానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయడా నికి, చిత్తశుద్ధితో ఉందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూ రు చేస్తామని ప్రస్తుతం మొదటి జాబితాలో అర్హు లైన నిరుపేదలకు ఇంది రమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ వారి ఇంటి స్థలాలకు భూమి పూజ చేశామని అన్నారు.

## మాదక ద్రవ్యాలు (డ్రగ్స్) నిర్మూలన కై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5కే రన్

**పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పి**
**సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు**
**నేషనల్ నింబల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు**

**ఆదిలాబాద్ :జూన్ 27,** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ పిలుపులో భాగంగా మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలన కై జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున 5కే రన్ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, పాయల శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఏఎస్పీ కాజల్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మనిషి జీవితంలో ప్రతిరోజు ముఖ్య మైనది అని చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేలు బొజ్జు, పాయల శంకర్ మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థులు




గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు బానిస అయితే కుటుంబాలే నాశనం అవుతాయన్నారు. కొన్ని క్షణాల మత్తు కొరకు చూస్తే జీవితాలు చిత్తు అవుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు మంచి మార్గంలో నడవాలి అన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ... జిల్లాలో మాదకద్రవ్యాలు నిర్మూలనకు పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించిన, అమ్మిన, గంజాయి పండించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ నిర్మూలన టోల్ ఫ్రీ నెంబర్ 1908 గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమాచార హక్కు రక్షణ చట్టం 2005 మరియు నేషనల్ నింబల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ (ఎన్.ఎన్.హెచ్.ఆర్.ఎఫ్) సభ్యులు డా.,కొండగుర్ల కమలాకర్, చెన్నాల రాజన్న, జితేందర్ లు మాట్లాడుతూ... విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్, మద్యం, గుట్కా, పొగాకు వంటి హానికరమైన మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ అధికారుల సలహాలు, సూచనలు, నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ గౌరవించి పాటించాలన్నారు. సామాజిక బాధ్యత తోనే 5కే కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. తమ సొసైటీ తరపున ప్రభుత్వ అధికారులతో కలిసి సమాజ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మనిషి "సమయం లేదు" అంటూ తనను తానే మర్చిపోయాడు

**ప్రపంచం సులభమైంది,వేగం పెరిగింది,సాంకేతికత దగ్గరైంది,దూరాలు తగ్గాయి,ఆధునికత పెరిగింది ,అవకాశాలు వచ్చాయి**
**పాటిల్ ఉదయ్ కుమార్ పత్రిక ప్రతినిధి**

**సంగారెడ్డి,కంగ్టి,జున్ 27 :** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పత్రిక ప్రతినిధి పాటిల్ ఉదయ్ కుమార్, శుక్రవారం నేటి సమాజంలో జీవించే మనుషుల,కథనం : పన్నె ఒడు గంటల ప్రయాణం నాలుగు గంటల్లో పూర్తవుతోంది, అయినా మనిషి అంటున్నాడు సమయం లేదు.పన్నెండు మందితో ఉండే కు టుంబం ఇద్దరికి చేరిపోయింది,అయినా మ నిషి అంటున్నాడు సమయం లేదు.నాలుగు వారాలు పట్టే సందేశం ఇప్పుడు నాలుగు సెకండ్లలో వస్తోంది,అయినా మనిషి అంటు న్నాడు సమయం లేదు.ఒకప్పుడు దూరంలోని మనిషి ముఖం చూడటానికి సంవత్సరాలు పట్టేది,ఇప్పుడది కేవలం ఒక సెకండ్లో కనిపిస్తోంది,అయినా మనిషి అంటున్నాడు సమయం లేదు.ఇంట్లో పైకి కిందకి వెళ్ళ డానికి పట్టే శ్రమ ఇప్పుడు ఎలివేటర్ వల్ల క్షణాల్లో ముగుస్తోంది,అయినా మనిషి అంటున్నాడు సమయం లేదు.బ్యాంక్ లో గంటల తరబడి క్యూలో కూర్చున్న మనిషి, ఇప్పుడు మొబైల్ లో కొన్ని సెకన్లలో లావా దేవీలు చేస్తున్నాడు,అయినా మనిషి అంటు న్నాడు సమయం లేదు.వారాలు పట్టే ఆరోగ్య పరీక్షలుఇప్పుడు కొన్ని గంటల్లో పూర్తవుతు న్నాయి,అయినా మనిషి అంటున్నాడు సమయం లేదు.ఒక చేతిలో స్కూటీ హ్యాండిల్,ఇంకో చేతిలో ఫోన్ ఎందుకంటే ఆగి మాట్లాడేందుకు సమయం లేదు.కారు నడుపు తూనే ఒక చేతిలో స్టీరింగ్,ఇంకో చేతిలో వాట్సాప్ ఎందుకంటే సమయం లేదు.ట్రాఫిక్ జామ్ అయితే రెండు లైన్లు దాటుతూ మూడో లైన్ తయారు చేస్తాడు ఎందుకంటే సమయం లేదు. నాలు గుమందితో కూర్చున్నా అసహనంగా ఫోన్‌లో వేలు వేశాడు ఎందుక ంటే ఎక్కడికో వెళ్ళాలి సమయం లేదు.ఒక్కడిగా ఉన్నప్పుడు శాంతిగా ఉంటాడు,కానీ ఎవరైనా ఎదురుగా ఉంటే అసౌకర్యంగా ఫోన్ చూస్తాడు ఎందుకంటే



సమయం లేదు.పుస్తకం చదవడానికి సమ యం లేదు,తల్లిదండ్రులకు ఫోన్ చేయడానికి సమయం లేదు,మిత్రుడిని కలవడానికి సమయం లేదు,ప్రకృతిని ఆస్వాదించడానికి సమయం లేదు.కానీ ఐపీఎల్ కోసం సమయం ఉంది,నెట్‌ఫ్లిక్స్ కోసం సమయం ఉంది, రీల్స్ కోసం సమయం ఉంది,రాజకీయాలపై చర్చల కోసం సమయం ఉంది,కానీ తనకోసం సమయం లేదు.ప్రపంచం సులభమైంది, వేగం పెరిగింది, సాంకేతికత దగ్గరైంది, దూరాలు తగ్గాయి, ఆధునికత పెరిగింది, అవకాశాలు వచ్చాయి.కానీ మనిషి "సమయం లేదు" అంటూ తనను తానే మర్చిపోయాడు.
నిశ్శబ్దంగా కూర్చుని తనతో మాటా డుకోవడానికి,తనను అర్థం చేసుకోవడానికి, కేవలం ఒక్క నిమిషం హాయిగా నవ్వడానికి సమయం లేదు అంటున్నాడు.ఒకరోజు నిజ ంగానే సమయమ్ వెళ్లిపోతుంది.
ఆఖరి క్షణంలో అర్థమవుతుంది,
ఏమంటే సమయం ఉండింది.కానీ మనమే "సమయం లేదు" అంటూ జీవించడాన్ని మరిచిపోయాము. కాబట్టి,ఈరోజే నిర్ణయం తీసుకోండి మీకోసం కొద్దిగా సమయం కేటాయించండి, బంధాల కోసం కొంత సమయం పెట్టండి, మనసు కోసం, ప్రశాం తత కోసం, జీవితమ్ అర్థం చేసుకోవడం కోసం కొంత సమయం వెచ్చించండి.ఎందుకు భూమిమీదకి వచ్చాం అని ఆలోచించడానికి సమయం లేదు"అనేది నిజం కాదు,అది కేవలం అలవాటు మాత్రమే.దానిని మార్చాలి. అందరు బాగుండాలి అందులో మనముండాలి.

## మాదకద్రవ్యాలు వద్దు కుటుంబం ముద్దు

**మత్తు పదార్థాలు వద్దు.. నైపుణ్యం ముద్దు**
**సుమారు 3000 మందితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహణ**
**డ్రగ్స్ రహిత జిల్లాలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**


**పార్వతీపురం మన్యం జిల్లా : జూన్ 27,**
ఇంటర్నేషనల్ డ్రగ్స్ డే సందర్భంగా పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్. వి. మాధవ్ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఐఏఎస్, నేతృత్వంలో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో మాదకద్రవ్యాలు వినియోగం,అక్రమ రవాణాకు రూపుమాపడానికి పార్వతీపురం పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు పోలీస్ శాఖ, ఈగల్ టీం, ఇతర డిపార్ట్మెంట్, విద్యార్థులతో కలిసి సుమారు 3000 మంది




తో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పడి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చ దిద్దడానికి ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు బోనెలు విజయ్ చంద్ర మాట్లాడుతూ.. యువత భవిష్యత్తులో నాశనం చేసేది డ్రగ్స్ అని అన్నారు. దీన్ని నివారించకపోతే యువతతో పాటు కుటుంబ వ్యవస్థ నాశనం అవుతుందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో డ్రగ్స్ గంజాయిని పట్టుకోగా దాని మూలాలు మన రాష్ట్రంలోనే ఉన్న ట్లు తెలిసిందని అన్నారు. ముఖ్యంగా పార్వ తీపురం పట్టి పీడ స్తున్న గంజాయి, నాటు సారా మొందించి నాటు సారా, గ ంజా యి రహిత జిల్లాగా పార్వతీపురం తీర్చిది ద్దాలని పిలు పుని చ్చారు. ఈ ప్రభుత్వం వచ్చాక నూతన సాంకేతిక పరి జ్ఞానంతో డ్రోన్లను వినియోగించి గంజాయి, నాటు సారా వంటి మత్తు పదార్థాలు స్థావరాలను తెలుసుకొని నిరోధించడం జరి గింది అన్నారు. అలాగే ప్రతి కుటుంబం తమ పిల్లల్ని గమ నిస న్రా, క్రమశిక్షణతో పెంచడం వలన డ్రగ్స్ రహిత జిల్లాగా పార్వ తీ పు రం రూపుదిద్దుకోగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశా రు. అ నంతరం జిల్లా కలెక్టర్, ఐటిడిఓ పిఓలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలపై నిర్లక్ష్య నీడ

**వెంటనే మఖ్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలను పరిష్కరించాలి**




**నారాయణపేట జిల్లా, మక్తల్ : జూన్ 27 :**

నారాయణపేట జిల్లా మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కు వినతి పత్రం అందచేసిన ఎబివిపి నాయకులు అనంతరం ఎబివిపి రాష్ట్ర నాయకులు ఎస్.వినయ్ కుమార్ మాట్లాడుతూ మఖ్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 500 మందికి పైగా విద్యార్థులు ఉన్నత విద్య కోసం గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులకు శిథిలావస్థకు చెందిన పాత భవనములోనే పాఠాలను వింటున్నారు. పైన స్లాబ్ ఎప్పుడు కూలి తలపై పడుతుందో అనే భయంతో బిక్కు , బిక్కు మంటున్నారు . కనీసం కూర్చోడానికి బెంచీలు కూడా లేక తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.మహిళా విద్యార్థులకు 62 మందికి ఒక మూత్రశాల ఉండడంతో బహిరంగ ప్రదేశాలలో వెళ్ళలేక సమస్యలతో సతమతమవుతున్నారు.అబ్బాయిలకు అయితే మరుగుదొడ్లు లేక బహిరంగ ప్రదేశాల వెళ్ళలేక తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు..వాటర్ ప్యూరిపె యర్ పాడయిపోయినందున తాగడానికి మంచినీరు కూడా లేవు.విద్యార్థులకు తగిన శౌచలయాలు లేక ,పెచ్చులు ఊడుతున్న స్లాబ్ లు, తరగతి గదులో బీటలు పారిన గోడలు , ఉర్దూ మీడియం, ఒకేషనల్ తరగతి గదులలో సరిపడ బెంచీలుకూడా లేవు. వర్షా కాలంలో కళాశాల మైదానంలో నీరు నిలుస్తున్న సందర్భాలలో కీటకాలు, విష సర్పాలు కూడా వస్తుంటాయి. ప్రహరీ గోడలు లేక పందులు స్వైర విహారం చేస్తుండడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు కూడా అడ్డాగా మారింది. అత్యంత దారుణంగా ఉన్న పరిస్థితులలో విద్యార్థులు సమస్యల గురించి ప్రిన్సిపాల్ కు వివరించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎబివిపి నాయకులు డిమా ండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల సమస్యల పరిష్కారంకోసం పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు నవీన్,శంకర్, సిద్దు, హరి మరియు కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు...

## జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీస్

**ఎండీఎం కార్మికుల తరపున సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి**

**సిర్పూర్ టౌన్:జూన్ 27,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల విద్యాశాఖ అధికారి కార్యా లయంలో జులై 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మిడ్ డే మీల్స్ కార్మికులతో కలిసి సమ్మె నోటీసు అందజేసిన సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల కృష్ణ మాచారి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించు కున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లు గా తీసుకొచ్చి వాటి అమలు కు కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం తీవ్రంగా ప్రయత్ని స్తోందన్నారు.అవి అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు,కార్మిక హక్కులు హరించబడ తాయన్నారు.జీతాల పెంపుదలకు, కార్మి కుల సమిష్టి బేరసారాల శక్తి బలహీన పడుతుంద న్నారు.ఉద్యోగ భద్రత, ఉపాధికి



గ్యారంటీ లేకుండా పోతుందన్నారు. కార్మికుల్ని బానిసత్వంలోకి నెట్టే లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయా లన్నారు. ఎండీఎం నిర్వ హణను స్వచ్ఛంద సంస్థ లకు ఇచ్చే నిర్ణయాన్ని ఉప సహరించుకోవాలని,ప్రభు త్వరంగ సంస్థల వాటాలు అమ్మడం, ప్రయివేటు పం చేయడం ఆపాలన్నారు.



వీటితో పాటు ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు మధ్యా హ్న భోజన కార్మికుల పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఇందులో ఎండీఎం యూని యన్ జిల్లా కోశాధికారి రూప,డి.ల క్ష్మీ,అంజనాబాయి,రేణుకా,సత్యమ్మ,ఖామర్ బేగం,రమ,మంజుల, పాటు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లేయర్స్ రూమ్‌కు గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకువచ్చిన శిఖర్ ధావన్



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ ఓ స్టన్నింగ్ విషయాన్ని వెల్లడించాడు. ఇండియా ఏ జట్టుతో 2006లో ఆస్ట్రేలియాలో టూర్ చేస్తున్న సమయంలో.. ప్లేయర్స్ రూమ్‌కు గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకువచ్చినట్లు చెప్పాడు. తన ఆటోబయోగ్రఫీలో ఈ విషయాన్ని తెలిపాడు. తాజాగా ఆ బుక్ రిలీజైన విషయం తెలిసిందే. ఫీల్డ్‌లో ఎప్పుడూ సరదాగా ఉండే ఆ క్రికెటర్.. ఎలా తన రూమ్‌కు ఇష్టపడిన అమ్మాయిని తీసుకువచ్చాడో వెల్లడించాడు. రోహిత్ శర్మతో రూమ్ షేర్ చేసుకున్న సమయంలో ఈ ఘటన జరిగింది.ఆస్ట్రేలియా టూర్ సమయంలో ఓ అమ్మాయితో ధావన్ ప్రేమాయణం సాగించాడు. అయితే క్రీజ్‌లో లేనప్పుడు రూమ్‌కు ఆ అమ్మాయిని తీసుకువచ్చేవాడు. ఆ టైంలో రోహిత్ శర్మ కొంత ఇబ్బందికి గురయ్యేవాడట. నిద్ర పోనివ్వవా అంటూ రోహిత్ ఆగ్రహానికి గురయ్యేవాడని శిఖర్ తన బుక్‌లో రాశాడు. డేటింగ్ రిలేషన్ గురించి టీమ్‌లో అందరికీ తెలిసిపోయిందని, దాంట్లో జట్టు సభ్యులు ఆమెను చూసేందుకు వచ్చేవారన్నాడు. చాలా అందంగా ఉంటుందని, సడెన్‌గా లవ్‌లో పడిపోయానని, తాను నా కోసమే పుట్టిందన్న భావన వచ్చిందని, పెళ్లి చేసుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్లు కూడా ధావన్ తెలిపాడు.ప్రతి రోజు మ్యాచ్ ముగిసిన తర్వాత ఆ అమ్మాయి వద్దకు వెళ్లి కలిసేవాడినని, ఓ రోజు డిన్నర్‌కు వెళ్తున్న సమయంలో ఆమె రూమ్‌కు వచ్చిన విషయాన్ని తెలుసుకున్న జట్టు సభ్యులు తన వెంటపడినట్లు ధావన్ తెలిపాడు. చేతుల్లో చేయి వేసి నడుస్తున్న సమయంలో.. సీనియర్ సెలెక్టర్ కూడా ఇద్దర్నీ చూసేసినట్లు గుర్తు చేశాడు.ఇండియా తరపున ధావన్ 34 టెస్టులు, 167 వన్డేలు, 68 టీ20లు ఆడాడు. వన్డేల్లో ధావన్ 44 సగటుతో 6793 రన్స్ చేశాడు. దాంట్లో 17 సెంచరీలు, 39 ఫిఫ్టీలు ఉన్నాయి. టెస్టుల్లో అతను 2315 రన్స్ చేశాడు. ఏడు సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# జస్‌ప్రీత్ బుమ్రా ఎంతకని



జస్‌ప్రీత్ బుమ్రా..భారత బౌలింగ్‌కు ఆయువుపట్టు. స్వదేశం, విదేశమన్న తేడా లేకుండా వికెట్ల వేట కొనసాగిస్తున్న మేరు నగధీరుడు. అసహజమైన బౌలింగ్ యాక్షన్‌తో ప్రత్యర్థి బ్యాటర్ల పాలిట సింహస్వప్నంలా నిలుస్తూ చిరస్మరణీయ విజయాలందిస్తున్నాడు. మెరుపు వేగానికి స్వింగ్ జోడిస్తూ బుమ్రా కొనసాగించే వికెట్ల విధ్వంసం మాటలకందనిది. ఎంత తోపు బ్యాటర్ అయినా.. బుమ్రా బౌలింగ్‌కు దిగాడంటే వెన్నులో వణుకు పుట్టాల్సిందే. ఫార్మాట్‌తో సంబంధం లేకుండా టీమ్‌ఇండియాకు ఆపద్బాంధవునిలా మారిన బుమ్రా టెస్టుల్లో తనకంటూ ప్రత్యేకతను సొంతం చేసుకున్నాడు. ఇటీవలి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఐదు టెస్టుల్లో ఏకంగా 32 వికెట్లు పడగొట్టి మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు. బౌలింగ్ భారాన్ని తన భుజస్కంధాలపై మోస్తూ ముందుకు సాగుతున్నాడు.తాజాగా ముగిసిన లీడ్స్ టెస్టులోనూ ఐదు వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టిన ఈ స్పీడ్‌స్టర్‌కు సహచర బౌలర్ల సహకారం కరువైంది. 44 ఓవర్లు బౌలింగ్ చేసిన బుమ్రా 5 వికెట్లు తీస్తే..సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, శార్దూల్ ఠాకూర్ కలిసి 92 ఓవర్లు వేసి 9 వికెట్లకే పరిమితమై ఘోరంగా నిరాశపరిచారు. గత కొన్నేండ్ల నుంచి పేస్ బౌలింగ్‌కు అన్నీతానై వ్యవహరిస్తున్న బుమ్రా..ఇంగ్లండ్‌తో రెండో టెస్టుకు అందుబాటులో ఉండటం లేదన్న వార్త అభిమానులను నిరాశకు గురి చేస్తున్నది .స్వింగ్‌కు సహకరించే ఇంగ్లండ్ పిచ్‌లపై బుమ్రా లేని లోటు పూడ్చలేనిది. సిరీస్‌కు ముందే చీఫ్ కోచ్ గౌతం గంభీర్ చెప్పినట్లు ఐదు టెస్టుల్లో బుమ్రా మూడింటికి మాత్రమే అందుబాటులో ఉంటాడా అన్న మాటను నిజం చేస్తూ రెండో టెస్టుకు అతనికి విశ్రాంతినిచ్చారు! ఇప్పటికే గెలువాల్సిన మొదటి టెస్టును ఇంగ్లండ్‌కు అప్పగించిన గిల్‌సేన%%% బుమ్రా లేకుండా రెండో టెస్టులో ఎలా రాణిస్తుందన్నది ఆసక్తికరం. ప్రస్తుత జట్టులో సిరాజ్ మినహాయిస్తే అంతగా అనుభవమున్న బౌలర్ లేకపోవడం భారత్‌ను మరింత ఇబ్బందుల్లోకి నెడుతున్నది. మాజీ చీఫ్‌కోచ్ రవిశాస్త్రి ఇప్పటికే చెప్పినట్లు బుమ్రాను గనుక రెండో టెస్టులో ఆడించకపోతే సిరీస్‌లో టీమ్‌ఇండియా 0-2తో వెనుకబడటం ఖాయంగా కనిపిస్తున్నది. మరి ఈ విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తున్నదో చూడాలి. బుమ్రా ఒక్కడే:సరిగ్గా మూడేండ్ల క్రితం ఇంగ్లండ్ పర్యటనకు వచ్చిన టీమ్ఇ ండియా బౌలింగ్ బలగాన్ని ప్రస్తుత కాంబిన ేషన్‌ను పరిశీలిస్తే తేడా స్పష్టంగా కనిపిస్తుంది. అప్పటి జట్టులో ఇషాంత్‌శర్మ, బుమ్రా, షమీ, సిరాజ్ పేస్ బౌలింగ్‌ను ముందుండి నడిపిం చారు. ఒకరిని మించి మరొకరు రాణించడంతో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను టీమ్‌ఇండియా 2-2తో డ్రా చేసుకుంది. కానీ ఇప్పటి జట్టులో బుమ్రా, సిరాజ్ మినహాయిస్తే ఇంగ్లండ్‌లో ఆడిన అనుభవం లేని బౌలర్లు ఉన్నారు. ప్రసిద్ధ్, ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ ప్రతిభ కల్గిన బౌలర్లే అయినా ఇంగ్లండ్ పరిస్థితులపై అంతగా అనుభవం లేకపోవడం టీమ్‌ఇండియాకు ప్రతిబంధకంగా మారింది. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టును పరిశీలిస్తే బుమ్రా 44 ఓవర్లలో 5 వికెట్లు తీస్తే..ప్రసిద్ధ్, సిరాజ్ అంతగా ఆకట్టుకోలేకపోయారు.ముఖ్యంగా గత సిరీస్‌లో దుమ్మురేపిన హైదరాబాదీ సిరాజ్ ఈసారి సత్తాచాటలేకపోతున్నాడు. బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తే సత్తా ఉన్న సిరాజ్ విఫలమవుతుండటం టీమ్‌ఇండియాను కలవరపెడుతున్నది. బర్మింగ్‌హామ్ టెస్టుకు బుమ్రా గైర్హాజరీ అయితే టీమ్‌ఇండియాకు సిరాజ్ నాయకత్వం వహించాల్సి ఉంటుంది. బుమ్రా స్థానంలో అర్ష్‌దీప్‌సింగ్ అరంగేట్రం దాదాపు ఖరారు కాగా, శార్దూల్‌కు బదులు నితీశ్‌కుమార్‌రెడ్డి లేదా కుల్దీప్‌యాదవ్ తుది జట్టులోకి రానున్నారు. ఇదిలా ఉంటే బుమ్రాకు తోడుగా మిగతా బౌలర్లు సత్తాచాటితే ఇంగ్లండ్ సిరీస్‌లో టీమ్‌ఇండియాకు తిరుగుండదు. లీడ్స్ టెస్టులో ఒక బుమ్రా బౌలింగ్‌లోనే నాలుగు క్యాచ్‌లు నేలపాలయ్యాయి అంటే అతని కచ్చితత్వం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. బుమ్రా ఉంటే ఎలా ఉం టుందో.. లేకపోతే అంతకన్నా బలహీనంగా ఉంటుందన్న పరిస్థితి తారుమారు చేయాల్సిన అవసరం మిగతా బౌలర్లపై ఎంతైనా ఉన్నది.2024 నుంచి భారత తరఫున టెస్టుల్లో బుమ్రా 15.07 సగటుతో 78 వికెట్లు తీశాడు. అదే సమయంలో మిగతా బౌలర్లంతా కలిసి 33.48 సగటుతో 80 వికెట్లకే పరిమితమయ్యారు. ఇందులో బుమ్రా ఆరుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన కనబర్చడం విశేషం.ఇంగ్లండ్‌లో భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన వారిలో ఇషాంత్(51) టాప్‌లో ఉండగా, కపిల్‌దేవ్ (43), బుమ్రా (42) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు.

# వెస్టిండీస్ క్రికెటర్‌పై లైంగిక దాడి ఆరోపణలు
# బాధితుల్లో 11 మంది మహిళలు !



గయానా: వెస్టిండీస్‌కు చెందిన ఓ క్రికెటర్‌పై లైంగిక దాడి ఆరోపణలు వచ్చాయి. ఓ యువతిని అతను లైంగికంగా వేధించినట్లు గయానాలో ఫిర్యాదు నమోదు అయ్యింది. అయితే ఆ క్రికెటర్ మరో 11 మంది మహిళలను కూడా లైంగికంగా వేధించినట్లు తెలుస్తోంది. ఆ క్రికెటర్ ఎవరన్నది వెల్లడించలేదు. అతను గయానాకు చెందినట్లు అంచనా వేస్తున్నారు. మైదానంలో ఓ రాక్షసుడు తిరుగుతున్నాడని గయానాకు చెందిన వార్తా సంస్థ ఓ కథనాన్ని రాసింది. ప్రస్తుతం అతను వెస్టిండీస్ జాతీయ జట్టులో ఆడుతున్నట్లు కూడా వెల్లడించారు. లైంగిక వేధింపులు, దాడులు, అత్యాచారం జరిగినట్లు ఆరోపణలు ఉన్నా.. ఆ క్రికెటర్‌పై మాత్రం ఇప్పటి వరకు ఎటువంటి కేసు నమోదు కాలేదు.వెస్టిండీస్ క్రికెట్ బోర్డు కూడా దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.పోలీసుల తీరుతో తన కూతురు ఆస్పత్రి పాలైందని బాధితురాలి తల్లి వాపోయింది. అత్యాచార ఘటనకు సంబంధించిన సమాచారం బయటకు రాకుండా పోలీసులపై ఉన్నతాధికారులు ఒత్తిడి పెడుతున్నారని బాధితురాలి కుటుంబం ఆరోపిస్తోంది. ఈ ఘటనపై విండీస్ క్రికెట్ బోర్డు స్పందించింది. ఓ యాడ్ కోసం అని తీసుకెళ్లి తన కూతుర్ని రేప్ చేశాడని బాధితురాలి తల్లి పోలీసులకు తెలిపింది. అప్పట్లో తన కుమార్తెకు 18 ఏళ్లు అని.. ఆ తర్వాత నుంచి తన ఆరోగ్యం ఆందోళనకరంగా మారిందని పేర్కొంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు రావాల్సి ఉందని.. ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటామని కరీబియన్ బోర్డు వివరణ ఇచ్చింది. కాగా, ఆస్ట్రేలియాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌తో బిజీగా ఉన్నాడు షమర్ జోసెఫ్. సిరీస్‌లోని తొలి టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన పేసర్.. రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ పడగొట్టాడు. ఇకపోతే, ఈ ఏడాది ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆడాడు షమర్ జోసెఫ్. 2024లో లక్నో టీమ్‌లోకి వచ్చిన ఈ పేసర్‌ను మెగా ఆక్షన్‌లో రైట్ టు మ్యాచ్ (ఆర్టీఎం) కింద రూ.75 లక్షల ధరకు తిరిగి జట్టులోకి తెచ్చుకుంది ఎల్ఎస్‌జీ. ఉండేందుకు క్రికెట్ బోర్డు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం విండీస్ జట్టులో అతనో కీలక ప్లేయర్ అని తెలిసింది. ఈ విషయం తమకు పూర్తిగా తెలియదని, కామెంట్ చేసే స్థితిలో లేమని విండీస్ బోర్డు ప్రెసిడెంట్ కిషోర్ షాలో తెలిపారు. 2024 జనవరిలో బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టులో ఆ క్రికెటర్ ఆడినట్లు ఓ లాయర్ తెలిపారు. ఆస్ట్రేలియాపై విజయం సాధించి స్వదేశానికి తిరిగి వచ్చిన సమయంలో అతనికి హీరో వెల్కమ్ ఇచ్చినట్లు కూడా చెప్పారు.

# కూతురు కంటే దేశమే ముఖ్యం రాహుల్ నువ్వు సూపర్





జట్టు అవసరాన్ని బట్టి ఏ స్థానంలోనైనా ఆడగల క్రికెటర్ కేఎల్ రాహుల్. ఓపెనింగ్, ఐదో స్థానంలో.. ఇలా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎక్కడ ఆడమన్నా ఓకే అంటూ క్రీజులో అడుగుపెడతాడీ క్లాస్ బ్యాటర్. ఆ ప్రత్యేకత అతడికి 'ట్రబుల్ షూటర్' అనే పేరు తీసుకొచ్చింది. ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఓపెనర్‌గా జట్టుకు శుభారంభాలు ఇస్తున్న రాహుల్.. తన నెలల బిడ్డను ఎంతో మిస్ అవుతున్నాడు. ఈ ఏడాది మార్చిలో తండ్రైన అతడు.. కూతురును ముద్దు చేయాల్సింది పోయి దేశం కోసం ఆడాల్సిందే అంటూ స్క్వాడ్ కంటే ముందుగానే ఇంగ్లండ్ విమానం ఎక్కాడు.బాలీవుడ్ నటి అథియా శెట్టిని పెళ్లి చేసుకున్న రాహుల్ మార్చిలో తండ్రిగా ప్రమోట్ అయ్యాడు. అథియా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తమ గారాలపట్టికి 'దేవుడిచ్చిన బహుమతి' అనే అర్థం వచ్చేలా 'ఇవారహ్ విపుల్ రాహుల్' అని నామకరణం చేసిందీ జంట. దాంతో, ఐపీఎల్ ముగియగానే కూతురితోతో గడిపాలనుకున్నాడు రాహుల్. కానీ, రోహిత్, కోహ్లీల వీడ్కోలుతో ఇంగ్లండ్ పర్యటనకు రాహుల్ లాంటి మ్యాచ్ విన్నర్ అవసరం ఏర్పడింది. దాంతో.. ఇంగ్లండ్ పర్యటనకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లాలనుకునాడీ సొగసరి బ్యాటర్. అయితే.. ఈ టూర్‌కు ముందు రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ హేమంగ్ బదానితో మాట్లాడా ు.'ఈమధ్యే తండ్రివి అయ్యావు. కూతురితో ఆడుకోవాలని లేదా? అని బదాని రాహుల్‌ను అడిగాడు. అందుకు అతడు 'లేదు హేమంగ్ భాయ్. నాకు కుటుంబం కంటే దేశమే ముఖ్యం. ప్రస్తుతం ఈ జట్టుకు నా సేవలు ఎంతో అవసరం. అందుకే.. నేను ముందుగానే ఇంగ్లండ్ వెళ్లాలని అనుకుం టున్నా. తొలి టెస్టుకు ముందే అనధికారిక టెస్టులు ఆడాలని ఉంది' అని చెప్పాడు. అతడి మాటలు విని షాకయ్యాను. కానీ, రాహుల్ చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజం అని బదాని వెల్లడించాడు.మామూలుగా అయితే.. అతడు స్క్వాడ్‌తో కలిసి తొలి టెస్టుకు ముందు ఇంగ్లండ్ వెళ్లితే సరిపోయేది. కానీ, తనపై ఆధారపడిన జట్టును ఆదుకోవాలంటే గొప్పగా రాణించాలని రాహుల్ అనుకున్నాడు. అందుకే ముందుగా వెళ్లి.. అక్కడి వాతావరణానికి అలవాటు పడాలని భావించాడు. అందుకని రెండు నెలల వయసున్న తన వారసుడిని కూడా మిస్ అయ్యేందుకు సిద్ధమయ్యాడీ. ఫ్యామిలీ కంటే దేశమే ముఖ్యమనుకునే రాహుల్ లాంటి క్రికెటర్‌ను తాను చూడలేదని అంటున్నాడు ఢిల్లీ కోచ్ బదాని.రోహిత్ శర్మ రిటైర్మెంట్‌తో ఖాళీ అయిన ఓపెనింగ్ స్థానాన్ని భర్తీ చేసిన రాహుల్ ఇంగ్లండ్ గడ్డపై సత్తా చాటుతున్నాడు. అనుభవజ్ఞుడైన అతడు జట్టును రెండు ఇన్నింగ్స్‌ల్లో ఆతిథ్య జట్టు బౌలర్లను ఉతికేసి జట్టును పటిష్ట స్థితిలో నిలిపి.. కుర్రాళ్లు చెలరేగి ఆడేందుకు బాటలు వేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో రిషభ్ పంత్‌తో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన రాహుల్ టీమిండియాను పోటీలోకి తెచ్చాడు. అయితే.. టెయిలెండర్ల వైఫల్యంతో 31 పరుగులకే చివరి ఆరు వికెట్లు కోల్పోయింది గిల్ సేన. అనంతరం 371 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ ఆడుతూపాడుతూ ఛేదించింది.

# వరుసగా నాలుగో రోజూ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు



దేశీయ స్టాక్ మార్కెట్‌లువరుసగా నాలుగో రోజూ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ కొనుగోళ్లు కొనసాగుతాయన్న అంచనాలతో సూచీల్లో లాభాల జోరు కొనసాగింది. ఐసీఐసీఐ బ్యాంక్ రిలయన్స్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. సెన్సెక్స్ మళ్లీ 84 వేల మార్కు దాటింది. నిఫ్టీ 25,600కు ఎగువన ముగిసింది.బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఉదయం 83,774.45 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఆరంభంలో స్వల్ప ఒడిదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజూ లాభాల్లో ముగిశాయి. బ్లూచిప్ సంస్థల షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు మధ్య తూర్పు దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడం సూచీలకు కలిసొచ్చింది. దీంతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ కూడా బలపడటం కూడా ర్యాలీకి దోహదం చేశాయి. లాభాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా ఎగిసిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ తిరిగి 83 వేల మైలురాయిని అధిగమించింది. మార్కెట్ ముగిసే సమయానికి 1,000.36 పాయింట్లు లేదా 1.21 శాతం అందుకొని 83,755.87 పాయింట్లకు చేరుకున్నది.మరోసూచి నిఫ్టీ 304.25 పాయింట్లు లేదా 1.21 శాతం ఎగబాకి 25,549 పాయింట్లకు చేరుకున్నది. వరుసగా మూడు రోజులుగా సూచీలు కదంతొక్కడంతో మదుపరులు రూ.9.70 లక్షల కోట్ల వరకు సంపదను పోగేశారు. గత మూడు సెషన్లలో సెన్సెక్స్ 1,859.08 పాయింట్లు లేదా 2.27 శాతం లాభపడింది. దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.9,70,200.71 కోట్లు పెరిగి రూ.4, 57,52,700.57 కోట్లకు చేరుకున్నది పెట్టుబడిదారుల్లో జోష్‌మదుపరులు ఎగబడి పెట్టుబడులు పెట్టడంతో సూచీలు వరుసగా మూడు రోజుల్లో రెండు శాతానికి పైగా ఎగిశాయి. ఇరాన్-ఇజ్రాయిల్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడం తోపాటు క్రూడాయిల్ ధరలు దిగిరావడం సూచీలకు కలిసొచ్చిందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులు కుమ్మరించడం కూడా సూచీలు పుంజుకోవడానికి పరోక్షంగా దోహదం చేశాయన్నారు.తర్వాత లాభాల్లోకి వెళ్లింది. ఇంట్రాడేలో 84,089.35 వద్ద గరిష్ఠాన్ని తాకి చివరికి 303 పాయింట్ల లాభంతో 84,058.90 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 88.80 పాయింట్ల లాభంతో 25,637.80 వద్ద ముగిసింది.సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటర్నల్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ 68.32 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా బంగారం ఔన్స్ 3,300 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

# కొత్త ప్రాజెక్టులు వస్తలే.. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బకు జంకుతున్న రియల్టర్లు



వెంచర్లపై వెనుకంజ ఇన్వెంటరీలను క్లియర్ చేసుకుంటే చాలన్న దుస్థితి నానాటికీ పడిపోతున్న స్థిరాస్తి అమ్మకాలుఈ ఏప్రిల్-జూన్‌లో హౌజింగ్ సేల్స్ 27 శాతం డౌన్ ప్రాప్‌ఈక్విటీ, అనరాక్ నివేదికలే నిదర్శనం హైదరాబాద్ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగం కుదేలైపోతున్నది. ఒకప్పుడు వందలాది ప్రాజెక్టులతో కళకళలాడిన హైదరాబాద్ మార్కెట్‌లో ఏడాదిన్నరగా కొత్త ప్రాజెక్టుల రాక క్రమేణా తగ్గిపోతున్నది. సీఎం రేవంత్ రెడ్డి సర్కారు తీసుకొచ్చిన హైడ్రా, తదనంతర కూల్చివేతలు, చెరువుల పరిరక్షణ పేరిట బఫర్ జోన్ మార్కింగ్ వంటివి రాష్ట్ర నిర్మాణ రంగం విధ్వంసమే లక్ష్యంగా సాగాయిమరి. ఈ క్రమంలోనే చాలామంది బిల్డర్లు కొత్త ప్రాజెక్టులను ప్రకటించడం కంటే.. తమ దగ్గరున్న స్థలాలు, ప్లాట్లతోపాటు నిర్మాణం పూర్తయినా ఇంకా అమ్ముడుపోని ఇండ్లు, ఫ్లాట్లను సైలెంట్‌గా సేల్ చేసుకోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గత ఏడాది ఏప్రిల్-జూన్‌తో పోల్చితే ఈ ఏడాది ఏప్రిల్-జూన్‌లో ప్రకటించిన కొత్త ప్రాజెక్టులు 19 శాతం తగ్గినట్టు తాజాగా ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ అనరాక్ విడుదల చేసిన నివేదిక చెప్తుండటం గమనార్హం.20 నుంచి 27 శాతం..గతంతో పోల్చితే ఈ ఏప్రిల్-జూన్‌లో ఇప్పటిదాకా నమోదైన అమ్మకాలు నిరాశాజనకంగానే ఉన్నాయి. తాజా రిపోర్టులో 27 శాతం క్షీణించి హైదరాబాద్‌లో హౌజింగ్ సేల్స్ 11,040గానే ఉన్నాయని అనరాక్ తెలియజేసింది. గత ఏడాది ఏప్రిల్-జూన్‌లో 15,085 యూనిట్ల విక్రయాలు జరిగాయన్నది. ఇటీవల వచ్చిన ప్రాప్‌ఈక్విటీ నివేదికలోనూ ఈసారి హైదరాబాద్‌లో రెసిడెన్షియల్ ప్రాపర్టీ సేల్స్ 20 శాతం పడిపోవచ్చని అంచనా వేసిన విషయం తెలిసిందే. నిజానికి గృహ రుణాలపై వడ్డీరేట్లు కూడా తగ్గుతున్నాయి. అయినప్పటికీ ఇండ్ల కొనుగోలుకు అంతమాత్రంగానే కస్టమర్లు ముందుకొస్తుండటంతో రాష్ట్ర మార్కెట్.. ప్రధానంగా హైదరాబాద్‌పై ప్రజల్లో ఒకింత నమ్మకం సడలిందా? అన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. కమర్షియల్ బేజారు..రెసిడెన్షియల్ సెగ్మెంట్ తర్వాత నగరంలో అత్యంత డిమాండ్ ఉన్నది కమర్షియల్ స్పేస్‌కు మాత్రమే. గత బీఆర్ఎస్ హయాంలో అందిన ప్రోత్సాహంతో ఇబ్బడిముబ్బడిగా వచ్చిన ఐటీ కంపెనీలతో ఆఫీస్ స్పేస్ మార్కెట్ కళకళలాడింది. కానీ ఇప్పుడు సీన్ రివర్సైంది. ఓవైపు కొరవడిన రాష్ట్ర ప్రభుత్వ సహకారం, మరోవైపు ఆర్థిక మాంద్యం ఛాయలు.. మార్కెట్‌లో స్తబ్ధతను తీసుకొచ్చాయి. వ్యయ నియంత్రణలో భాగంగా కంపెనీలు నియామకాలకు దూరంగా ఉంటుండటమేగాక, ఉన్న ఉద్యోగుల్నీ తీసేస్తున్నాయి. ఫలితంగా ఆఫీస్ స్పేస్‌కు డిమాండే లేకుండా పోయింది. నిజానికి గత ప్రభుత్వం దూరదృష్టితో అన్ని రంగాలకు పెద్దపీట వేయడంతో ఫార్మా, ఏరోస్పేస్, ఐటీ, డాటా సెంటర్స్, ఈ-కామర్స్ ఇలా ఎన్నో రంగాల కంపెనీలు హైదరాబాద్‌కు క్యూ కట్టాయి. దీంతో ఇక్కడి ఆఫీస్ స్పేస్ దేశంలోనే అత్యంత ఆదరణను చూరగొన్నది. కాగా, డిమాండ్ లేమితో వచ్చే మూడేండ్లకు సరిపడా ఇన్వెంటరీలు మార్కెట్‌లో ఉన్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. 40 శాతం కమర్షియల్ టవర్లు ఖాళీగానే ఉన్నట్టు వెల్లడైంది. గతంతో పోల్చితే గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల నుంచీ గిరాకీ తగ్గడంతో ఆఫీస్ స్పేస్ నిర్వాహకుల పరిస్థితి అయోమయంగా తయారైంది.భయం.. భయంరియల్ ఎస్టేట్ రంగానికి స్వర్గధామంలా ఉన్న హైదరాబాద్ నగరంలో అమ్మకాల్లేక బిల్డర్లు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. మార్కెట్ స్వరూపమే మారిపోవడంతో ఉన్న ప్రాజెక్టులలో మిగిలిపోయిన వాటిని అమ్ముకుంటే సరిపోతుందనే భావనకు వచ్చారు . ప్రభుత్వ విధానాలు బిల్డర్లతోపాటు, భవిష్యత్తుకు భరోసా ఉంటుందని గతంలో స్థిరాస్తుల్ని కొన్న యజమానుల్నీ భయపెడ ుతున్నాయి. ఈ పరిస్థితి మార్కెట్‌లో ధరల పతనానికీ దారితీస్తుండటం ఇప్పుడు నిర్మాణ రంగానికి శాపంలా పరిణమించింది. నగర రియల్ ఎస్టేట్ రంగానికి దన్నుగా నిలిచే రెసిడెన్షియల్ సెగ్మెంట్ కళావిహీనంగా తయారైందంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. ప్రభుత్వ విధానాలు మార్కెట్‌ను తీవ్ర స్థాయిలో దెబ్బతీశాయని, ముఖ్యంగా హైడ్రా భయంతో బిల్డర్లు కొత్త ప్రాజెక్టులకు దూరమయ్యారని అనరాక్ నివేదికను చూస్తే అర్థమవుతున్నది. నిరుడు ఏప్రిల్- జూన్‌లో 13,750 యూనిట్లను కొత్తగా మార్కెట్లోకి రియల్టర్లు తెచ్చారు. అయితే ఈ ఏడాది ఇదే వ్యవధిలో అవి 11,105కు పరిమితమయ్యాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## 'కన్నప్ప' మూవీ రివ్యూ.. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ ఎలా ఉందంటే




మహాశివభక్తుడైన కన్నప్ప కథతో ఇండియాలో మొత్తం అయిదారు సినిమాలొచ్చాయి. వాటిలో తెలుగులో శ్రీకాళహస్తి మహత్మ్యం, భక్తకన్నప్ప సినిమాలు బ్లాక్‌బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. తెలుగు ప్రేక్షకులు కన్నప్ప పాత్రలో కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్‌నీ, రెబల్‌స్టార్ కృష్ణంరాజునీ చూశారు. బ్రహ్మరథం పట్టారు కూడా. అంతటి మహానటులు చేసిన పాత్రను, అంతటి విజయాలను అందుకున్న కథను మళ్లీ చేయడం, మళ్లీ తీయడమంటే అది నిజంగా సాహసమే. ఆ సాహసమే మంచు ఫ్యామిలీ చేసింది. ఈ సినిమా ప్రకటన వచ్చిన నాటి నుంచి సినిమాపై సోషల్ మీడియాలో రకరకాల కామెంట్లు.. అవహేళనలు. ఈ శల్యపరీక్షలన్నింటినీ ఎదుర్కొంటూ ఎట్టకేలకు తెలుగులో మూడోసారి 'కన్నప్ప' కథ ఈ శుక్రవారం తెరమీదకు వచ్చింది. మరి ఈ భక్తిరసాత్మకమైన కథ మళ్లీ దృశ్యకావ్యంగా జనాన్ని మెప్పించిందా? లేక అవహేళనల్ని నిజం చేసిందా? ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే ముందు కథలోకి వెళ్లాలి.కథ ఇది దాదాపు అందరికీ తెలిసిన కథే. బోయవాడైన తిన్నడు(మంచు విష్ణు)కి చిన్నప్పట్నుంచీ దేవుడంటే గిట్టదు. మూఢ విశ్వాసాలను తిన్నడు అస్సలు ఉపేక్షించడు. మహావీరుడుగా పెరుగుతాడు. స్వశక్తినే నమ్ముతాడు. ఒకానొక సందర్భంలో గూడెం పెద్దల నిర్ణయాన్ని తిన్నడు ప్రశ్నిస్తాడు. దాంతో గూడెం నుంచి తిన్నడు బహిష్కరించబడతాడు. తిన్నడిని మనసారా ప్రేమించిన నెమలి(ప్రీతి ముకుందన్) కూడా అయినవారందర్నీ వదిలి తిన్నడిని అనుసరిస్తుంది. శివభక్తురాలైన నెమలికి అడవిలో ఎక్కడో అజ్ఞాతంలో ఉన్న పంచభూతాత్మకమైన వాయులింగాన్ని చూడాలని కోరిక. ఎప్పుడూ నిరంతరం శివధ్యానంలోనే ఉంటుంది తను. నెమలి అలా నిత్యం శివధ్యానంలో ఉండటం తిన్నడికి నచ్చదు. మరోవైపు అజ్ఞాతంలో ఉన్న ఆ వాయులింగాన్ని మహదేవశాస్త్రి పరులకంట పడనీయకుండా రహస్యంగా పూజిస్తుంటాడు. సృష్టిస్థితిలయ కారుడైన ఈశ్వరుడి ప్రతిరూపమైన ఆ వాయు లింగం తనకు మాత్రమే సొంతం అనేలా ప్రవర్తిస్తుంటాడు మహదేవశాస్త్రి. ఓ మహాశివరాత్రి పర్వదినాన భార్య నెమలితో గొడవ పడ్డ తిన్నడు, వేటకని అడవికి బయలుదేరతాడు. కానీ శివాజ్ఞ లేకపోవడంతో అతనికి వేట దొరకదు. ఆ తర్వాత ఓ అద్భుతం జరుగుతుంది. ఏమిటా అద్భుతం? తిన్నడు కన్నప్పగా ఎలా మారాడు? ఈశ్వరుడు వాయులింగంగా ప్రపంచానికి ఎలా సాక్షాత్కరించాడు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.ఇప్పటివరకూ వచ్చిన రెండు కన్నప్ప కథలకూ ఈ కథకూ కొంత తేడా ఉంది. ఇప్పటివరకూ వచ్చిన రెండు కథలు ధూర్జటిమహాకవి రాసిన 'శ్రీకాళహస్తీశ్వరమహత్మ్యం' కావ్యం ఆధారంగా తీసినవి కాగా, ఈ కన్నప్ప మాత్రం శ్రీకాళహస్తి స్థల పురాణం ఆధారంగా తీసిన కథ. అందువల్లే గత చిత్రాల్లో కనిపించిన కొన్ని పాత్రలు ఈ సినిమాలో కనిపించవ్. దక్షిణభారతానికి చెందిన ఓ మహాపుణ్యక్షేత్రానికి చెందిన ఈ కథను ఉత్తరాదివాడైన దర్శకుడు ముఖేష్‌కుమార్‌సింగ్ అద్భుతంగా అర్థం చేసుకొని తెరకెక్కించాడనిపిస్తుంది. ఓ కొత్త సినేరియాను ఆయన తెరపై చూపించారు. మాస్ ప్రేక్షకుల్ని దృష్టిలో పెట్టుకొని ప్రథమార్ధం హీరోయిజాన్ని ఎలివేట్ చేస్తూ.. భారీ యుద్ధ సన్నివేశాలతో కథను నడిపించాడు. మరోవైపు హీరోహీరోయిన్ల రొమాంటిక్ సన్నివేశాలతో మురిపించాడు. ఇక ద్వితీయార్ధం తిన్నడు కన్నప్పగా మారే క్రమాన్ని మాత్రం అద్భుతంగా తెరపై ఆవిష్కరించాడు. అసలు మంచు విష్ణు నుంచి అలాంటి నటనను ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేసుండరు. అందరి అంచనాలనూ తారుమారు చేస్తూ చాలా గొప్పగా నటించాడు విష్ణు. నాస్తికుడిగా, మహాభక్తునిగా, మరోవైపు అర్జునుడిగా ఇలా రకరకాల షేడ్స్‌తో మెప్పించారు విష్ణు. ఈ సినిమాలో కైలాసం ఎపిసోడ్స్ మాత్రం కాస్త వీక్‌గా అనిపిస్తాయి. అక్షయ్‌కుమార్, కాజల్ ఉత్తరాది శివపార్వతులుగా కనిపించడం వల్ల, ఆ సన్నివేశాలు వచ్చినప్పుడు ఏదో హిందీ టీవీ సీరియల్ చూస్తున్న ఫీల్ కలుగుతుంది. ఇక ఇందులో మోహన్‌లాల్, ప్రభాస్ పోషించిన ప్రత్యేక పాత్రలను దర్శకుడు చక్కగా మలిచాడు. ముఖ్యంగా చివరి 40 నిమిషాలు ఈ సినిమా నెక్స్ట్ లెవల్‌లో ఉంది. తిన్నడికి శివుడ్ని తెలియజేసేందుకు కైలాసం నుంచి రుద్రుడు ఎప్పుడైతే దిగాడో అక్కడ్నుంచి కథ ఉత్కంఠకు లోను చేసింది. ప్రేక్షకుల్ని కూడా భక్తిపారవశ్యుల్ని చేసింది. కొన్ని సన్నివేశాలైతే గుజ్‌బమ్స్ తెప్పించాయి.ఎవరెవరు ఎలా చేశారు? కన్నప్పగా, తిన్నడిగా, అర్జునుడిగా.. ఇందులో మూడు రకాలుగా కనిపించాడు మంచు విష్ణు. ఎవరూ ఊహించని విధంగా అందరి అంచనాలనూ తారమారు చేసి అద్భుతంగా నటించాడు. ముఖ్యంగా చివరి 40 నిమిషాలు మంచు విష్ణు నటన అద్భుతం. ఈ సినిమాలో విష్ణు తర్వాత చెప్పుకోవాల్సిన పాత్ర ప్రభాస్. ఆయన పాత్ర నిడివి ఓ 40 నిమిషాలుండొచ్చు. ఆ కొద్ది సమయంలోనే సినిమాకు ప్రాణం పోసేశారు ప్రభాస్. సినిమా విజయానికి బలమైన బాటలు వేశారు. రుద్రుడిగా ఆయన నటన కొన్నేళ్లు గుర్తుండిపోతుంది. ఒక సందర్భంలో శివుడిగా కూడా ప్రభాసే చేస్తే బావుండేది కదా.. అనే భావన కూడా ఆడియన్స్‌కి కలుగుతుంది. ఇక మోహన్‌లాల్ పాత్ర చాలా చిన్నది. కిరాతకార్జునీయం ఎపిసోడ్‌లో శివుడిగా మోహన్‌లాల్, అర్జునుడిగా మంచు విష్ణు కనిపిస్తారు. ఇంట్రవెల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే ఈ ఎపిసోడ్ సినిమా హైలైట్స్‌లో ఒకటి. మోహన్‌లాల్ ఎప్పటిలాగే తనదైన శైలిలో అదరహో అనిపించారు. ఇక మహదేవశాస్త్రిగా మోహన్‌బాబు జీవించారు. మొత్తంగా సినిమాలో నటించినవారంతా పరిధిమేర రక్తికట్టించారు. కథకు అవసరంలేని, అసహనం కలిగించే పాత్రల్ని బ్రహ్మానందం, సప్తగిరి పోషించారు. టెక్నికల్‌గా దర్శకుడు ముఖేష్‌కుమార్‌సింగ్ దర్శకత్వ ప్రతిభ ఈ సినిమాలో అడుగడుగునా కనిపించింది. ముఖ్యంగా చివరి 40 నిమిషాలు ఆయన ఓ అద్భుతాన్నే ఆవిష్కరించారు. ప్రేక్షకుల్ని భక్తిపారశ్యుల్ని చేశారు. ఏదేమైనా ఈ సినిమా యుద్ధ సన్నివేశాలు కాస్త వీక్‌గానే అనిపిస్తాయి. ఫైట్ల విషయంలో కాస్త జాగ్రత్త పడితే బావుండేది. ఇక ఈ సినిమా కెమెరా వర్క్ సూపర్. ప్రతి ఫ్రేమ్‌నీ ఓ పెయింటిగ్‌లా మలిచారు డీవోపీ షెల్డెన్. వాయులింగం డిజైన్ కూడా చాలా బావుంది. ఈ విషయంలో కళా దర్శకుడ్ని అభినందించాలి. ఇక ఈ సినిమాలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది మ్యూజిక్. స్టీఫెన్ దేవస్సీ సంగీతం ఈ సినిమాకు ప్రధాన బలం. ఆయనిచ్చిన నేపథ్య సంగీతం సన్నివేశాలకు ప్రాణం పోసింది. ముఖ్యంగా చివరి 40 నిమిషాలు నేపథ్యసంగీతంతో ఆడియన్స్‌ని రోమాంచితుల్ని చేశారాయన. అన్ని పాటలూ బావున్నాయి.చివరిగా చెప్పొచ్చేదేంటంటే.. ఈ రోజుల్లో ఇలాంటి సినిమా చేయడం ఓ సాహసం. నేటి తరానికి ఈ కథను చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సినిమా చూస్తున్నంతసేపు చారిత్రాత్మకంగా కొన్ని ప్రశ్నలు ఉత్పన్నమయినా.. జనరంజకంగా సినిమాను మలిచే క్రమంలో దర్శకుడు ఆ మాత్రం సినిమాటిక్ లిబరిటీ తీసుకోవడం తప్పేం కాదు. మొత్తంగా అందరూ చూడాల్సిన సినిమా 'కన్నప్ప'బలాలుకథ, కథనం, సంగీతం, కెమెరా, పాత్రధారులు నటన..బలహీనతల కైలాసం ఎపిసోడ్స్, బ్రహ్మానందం కామెడీ సీన్స్,పథమార్ధం కాస్త స్లో నేరేషన్..రేటింగ్ 3/5

## నిధి అగర్వాల్ వింత అలవాటు.. రాత్రిళ్లు అవి చూడాల్సిందేనట



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే టాలీవుడ్ హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. సినిమాలకు సంబంధించిన అప్డేట్స్‌తో పాటు, తన గ్లామరస్ ఫోటోషూట్స్‌తో తరచూ నెట్టింట్లో హల్‌చల్ చేస్తూ ఉంటుంది. అంతేకాక, అభిమానులతో చిట్‌చాట్ చేసి ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేయడంలోనూ నిధి ముందుంటుంది. తాజాగా, ప్రతి రోజు రాత్రి తానే చేసే ఒక ఆసక్తికర విషయాన్ని అభిమానులతో పంచుకుంది. రాత్రి సమయంలో నాకు ఒక మర్డర్ మిస్టరీ సినిమా లేదా వెబ్ సిరీస్ చూడడం అలవాటుగా మారింది. కానీ ఇప్పుడు కొత్త కంటెంట్ దొరకడం లేదు. దయచేసి నాకు మంచి మర్డర్ మిస్టరీలు సజెస్ట్ చేయండి. ఏ భాష అయినా సరే! అని నిధి తన ట్వీట్ ద్వారా ఫ్యాన్స్‌ను కోరింది.నిధి ట్వీట్ కు నెటిజన్ల నుంచి ఆశించినంత రెస్పాన్స్ వచ్చిందనే చెప్పాలి. కానీ చాలా మంది కాస్త సెటైరిక్ మూడ్‌లోనే ఆమెకి రిప్లై ఇచ్చారు. రాధే శ్యామ్, బ్రహ్మోత్సవం,ఆచార్య , అజ్ఞాతవాసి సినిమాలు మర్డర్ మిస్టరీలే అంటూ కామెంట్ చేశారు. ఇక "హరి హర వీరమల్లు" సినిమా ఇప్పటివరకు విడుదల కాకపోవడం కూడా మర్డర్ మిస్టరీ అయిపోయిందని ఓ అభిమాని ఫన్నీగా స్పందించాడు. మరికొందరు "ఆదిపురుష్", "ఫ్యామిలీ స్టార్", "శక్తి", "స్పైడర్", "వరుడు", "భోళా శంకర్" వంటి సినిమాల పేర్లను మర్డర్ మిస్టరీలు అంటూ సజెస్ట్ చేశారు.ఇక మేఘాలయ హనీమూన్ కేసు, తేజేశ్వర్ మర్డర్ కేసులాంటివి అసలైన మర్డర్ మిస్టరీలని, వాటి గురించి తెలుసుకోమంటూ కొందరు సలహాల ఇచ్చారు. కానీ ఇప్పుడు కొత్త కంటెంట్ దొరకడం లేదు. దయచేసి నాకు మంచి మర్డర్ మిస్టరీలు సజెస్ట్ చేయండి. ఏ భాష అయినా సరే! అని నిధి తన ట్వీట్ ద్వారా ఫ్యాన్స్‌ను కోరింది.నిధి ట్వీట్ కు నెటిజన్ల నుంచి ఆశించినంత రెస్పాన్స్ వచ్చిందనే చెప్పాలి. ఇస్మార్ట్ శంకర్ చిత్రంతో మంచి క్రేజ్ తెచ్చుకున్న నిధి అగర్వాల్ ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరి హర వీరమల్లు చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. అలానే రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ది రాజా సాబ్ సినిమాల్లో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో తెరకెక్కుతున్నాయి.హరి హర వీరమల్లు సినిమా జూలై 24, 2025న విడుదలకు సిద్ధమవుతుండగా, ది రాజా సాబ్ మూవీ డిసెంబర్ 5, 2025న థియేటర్లలోకి రానుంది. ఈ రెండు సినిమాల తర్వాత తన కెరీర్ మరో మలుపు తిరుగుతుందన్నఆశాభావం నిధిలో కనిపిస్తోంది

## కన్నప్ప ఫస్ట్ డే ఫస్ట్ షో చూసిన మంచు మనోజ్.. ఆయన ఏం రివ్యూ ఇచ్చారంటే





గత కొద్ది రోజులుగా మంచు విష్ణు, మంచు మనోజ్ మధ్య కోల్డ్ వారే నడుస్తుంది. ఈ క్రమంలో కన్నప్ప సినిమాలోని శివయ్య అనే డైలాగ్‌తో విష్ణుపై సెటైరికల్‌గా కూడా స్పందించాడు. అయితే మూవీ రిలీజ్‌కి ముందు విష్ణు పేరు ఎక్కడా ప్రస్తావించకుండా టీం అందరికి కంగ్రాట్స్ తెలియజేశారు. ఈ సినిమా కోసం మా నాన్నగారు , ఆయన బృందం ఎన్నో సంవత్సరాలుగా ఎంతో ప్రేమతో, అంకితభావంతో పనిచేశారు. ఈ సినిమా అద్భుతమైన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. అదే విధంగా అరియానా, వివియానా, అవ్రామ్‌లు (మంచు విష్ణు పిల్లలు) వెండితెరపై మంచి జ్ఞాపకాలను పంచుకోనుండటం చూడటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను అని మనోజ్ రాసుకొచ్చాడు.ఇటు, తనికెళ్ల భరణి గారి గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, తనికెళ్ల భరణి గారి జీవితకాల స్వప్నం రేపు సాకారం కాబోతున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది అంటూ మనోజ్ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు.అంతే కాకుండా, ఈ సినిమాలో నటించిన పలువురు సినీ దిగ్గజాలకు కూడా మంచు మనోజ్ కృతజ్ఞతలు తెలిపారు. మంచి హృదయం ఉన్న ప్రభాస్ గారికి, దిగ్గజాలు అయిన మోహన్‌లాల్ గారికి, అక్షయ్ కుమార్ గారికి, ప్రభుదేవా గారికి, ఈ సినిమాను ప్రేమతో, నమ్మకంతో ఆదరించిన ప్రతి ఒక్కరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు. మీరందరూ వెండితెరపై ప్రకాశించడం చూడాలని ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను అని రాసుకొచ్చారు.ఇక ఈ రోజు కన్నప్ప చిత్రం ప్రేక్షకుల ముందుకు రాగా, ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేందుకు మనోజ్ ప్రసాద్ ఐమాక్స్ కి వెళ్లారు. సినిమా చూసిన అనంతరం రివ్యూ కూడా ఇచ్చారు. తాను ఊహించిన దానికంటే సినిమా చాలా బాగుందని అన్నారు. ప్రభాస్ వచ్చిన తర్వాత సినిమా నెక్స్ట్ లెవెల్ కి వెళుతుందని చెప్పుకొచ్చారు. చివరి 20 నిమిషాలు సినిమా బాగుంది. ప్రభాస్ అన్న ఇంత బాగా యాక్టింగ్ చేస్తారని అస్సలు ఊహించలేదు. సినిమా మంచి విజయాన్ని సాధించాలని ప్రార్థిస్తున్నా. కొన్ని సన్నివేశాలు ఎంతో భావోద్వేగానికి గురి చేశాయి. ఇక నా తండ్రి మోహన్ బాబు యాక్టింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అని మనోజ్ అన్నారు.

## ఆ పని చేస్తే ఏ సెలబ్రిటీని అయిన ఇండస్ట్రీ నుండి బహిష్కరిస్తాం.. దిల్ రాజు వార్నింగ్ !



ప్రపంచ అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం రోజును పురస్కరించుకుని చేపట్టిన అవగాహన కార్యక్రమంలో రామ్ చరణ్, విజయ్ దేవరకొండతో పాటు దిల్ రాజు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన రామ్ చరణ్ తండ్రిగా నాకు భయమేస్తుంది. మాదక ద్రవ్యాల వలన రేపు పొద్దున్న మా పిల్లల్ని బయటకి పంపించాలంటే టెన్షన్‌గా ఉంది. మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయి. పొద్దున్నే లేచి వ్యాయామం చేసి, ఆ తర్వాత మన వర్క్ పూర్తి చేసి, ఇంటికి వచ్చి ఓ ఆట ఆడుకుని, ఫ్యామిలీతో టైం స్పెండ్ చేయడంలో ఎంతో హై ఉంటుందని అన్నాడు.ఇక విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. మనకి మన హెల్త్ చాలా ముఖ్యం. ఆరోగ్యం సరిగా లేకపోతే ఏమీ చేయలేం. యువతని పాడు చేస్తే ఒక దేశాన్ని పాడు చేసినట్టే అని విజయ్ అన్నారు. ఒక్కసారి డ్రగ్స్‌కి అలవాటు పడితే ఇంకా జీవితంలో మరో లక్ష్యం అంటూ ఏది ఉండదు. మన దేశం మనం నెంబర్ వన్ లో ఉండాలంటే మాదకద్రవ్యాలని మన చెంతకి రానివ్వకూడదు అని విజయ్ పిలుపునిచ్చారు. ఇక దిల్ రాజు మాట్లాడుతూ..మలయాళ చిత్ర పరిశ్రమలో డ్రగ్స్ వినియోగం నిర్ధారణ అయితే, సంబంధిత వ్యక్తులను పరిశ్రమ నుంచి బహిష్కరిస్తారు. తెలుగు పరిశ్రమలో కూడా అలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఇది సమాజానికి బలమైన సందేశాన్ని ఇస్తుంది అని దిల్ రాజు అన్నారు.ఎఫ్‌డీసీ తరఫున చిత్ర పరిశ్రమ పెద్దలతో చర్చించి, ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతివ్యక్తి తనవంతు పాత్ర పోషించాలి అని పిలుపునిచ్చారు దిల్ రాజు. నేను గాని నా కుటుంబ సభ్యులు గానీ నాకు తెలిసిన వాళ్ళు కానీ ఎవరు కూడా మాదకద్రవ్యాలు తీసుకోకుండా నేను నా వంతు ప్రయత్నం చేస్తాను. నాలాగే మీరందరూ కూడా ప్రతిజ్ఞ తీసుకుంటే మన తెలంగాణ రాష్ట్రం మొత్తం మాదకద్రవ్యాలు లేకుండా నిర్మూలించగలుగుతాం అని స్పష్టం చేశారు దిల్ రాజు.

## వైల్డ్ అవతార్‌లో రష్మిక.. ఈ సారి యోధురిలాగా అదరగొట్టనుందా






నేషనల్ క్రష్ రష్మిక తన కెరీర్‌లో దూసుకుపోతుంది. పుష్ప 2, ఛావా, సికందర్ సినిమాల్లో తన ప్రతిభను చాటిన ఈ ముద్దుగుమ్మ ఇటీవల కుబేరాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకుంది. ఇక ఇప్పుడు మరో విభిన్నమైన పాత్రతో ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమైంది. ఈ రోజు రష్మిక తన కొత్త ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు "మైసా" అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ చిత్రానికి రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది.తాజాగా విడుదలైన పోస్టర్‌లో రష్మిక చాలా వైల్డ్‌గా కనిపిస్తుంది. పోస్టర్ చూస్తుంటే రష్మిక పోషిస్తున్న పాత్ర పూర్తి భిన్నంగా ఉండబోతుందని అర్థమవుతుంది. టైటిల్ పోస్టర్‌లో ఆమె శక్తివంతమైన వారియర్ రూపంలో కనిపించి అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. ఇందులో ఆమె పాత్ర గురించి నిర్మాతలు ఇచ్చిన హింట్ మరింత క్యూరియాసిటీ పెంచింది. ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి అని చెప్పుకురాగా ఈ చిత్రంలో రష్మిక యోధురాలిగా పోస్టర్ చూస్తుంటే రష్మిక పోషిస్తున్న పాత్ర పూర్తి కనిపించనుందని తెలుస్తుంది. ఒక యాక్షన్ డ్రామాగా మూవీని రూపొందిస్తున్నట్టు సమాచారం.. రష్మిక ఇప్పటివరకు కనిపించిన పాత్రల కంటే పూర్తిగా భిన్నమైన షేడ్‌లో ఇందులో కనిపించనుందని అర్థమవుతోంది. ఎమోషన్, పవర్, యాక్షన్ మేళవించిన పాత్రను రష్మిక పోషించబోతున్నట్లు ఫస్ట్ గ్లింప్స్ ద్వారా స్పష్టం అవుతుంది.ముక్కు పుడక, ట్రెడిషనల్ శారీతో పాటు రక్తంతో కూడిన ముఖం ఆమె పవర్ ఫుల్‌గా కనిపించారు ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి రష్మిక స్పందిస్తూ%`% "నేను ఎప్పుడూ కొత్తదనం, వైవిధ్యం కోరుకుంటాను. అందుకే అలాంటి కథలకే ప్రాధాన్యత ఇస్తాను. 'మైసా' అలాంటి చిత్రమే. ఇది నేను ఇంతకు ముందెన్నడూ చేయని పాత్ర,ఇది నా కెరీర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే అని తెలియజేసింది.

## ఎన్టీఆర్- త్రివిక్రమ్ ప్రాజెక్ట్‌పై పెరిగిపోతున్న అంచనాలు



.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం సినిమాల పరంగా దూసుకుపోతున్నాడు. చివరిగా దేవర పార్ట్ 1 చిత్రంతో సందడి చేసిన తారక్, మరి కొద్ది రోజులలో వార్ 2 చిత్రంతో పలకరించబోతున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లో కూడా తన హవా కొనసాగించనున్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఆగష్టు 15న విడుదల కానుండగా, ఫ్యాన్స్ మూవీపై ఓ రేంజ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకున్నారు. మరోవైపు తారక్ ..మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాతో మాస్ ట్రీట్ పక్కా రానుందని అంటున్నారు.ఇక జూనియర్ ఎన్టీఆర్.. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ భారీ మైథాలజికల్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఫిల్మ్ నగర్‌లో జోరుగా ప్రచారం నడుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందబోయే ఈ సినిమాకి సంబంధించిన కథపై ఇప్పటికే చర్చలు జోరుగా సాగుతున్నాయి. నిర్మాత నాగ వంశీ ఇటీవల ఇచ్చిన హింట్ ప్రకారం, ఈ కథ ఓ పౌరాణిక శక్తిరూపం అయిన సుబ్రహ్మణ్య స్వామి ఆధారంగా ఉండబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. కుమారస్వామి, కార్తికేయ, మురుగన్ అని పిలిచినా అది ఆ ఒక్క దేవత రూపమే. అయితే త్రివిక్రమ్ ఈ పౌరాణిక అంశాన్ని ఎలా స్క్రీన్ పై ఆవిష్కరించబోతున్నారు? స్కంద పురాణం నుంచి ఎలాంటి సంఘటనలను కథలో మిళితం చేయబోతున్నారు? అన్నది సినీ ప్రేమికుల్లో ఆసక్తిని రేపుతోంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861